بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR
Qadian

www.akhbarbadr.in

24 జులై 2025 క్రీ, శ. - 24 వఫా 1404 హి, శ.
28 ముహర్రం 1447 హి,ఖ.

సంపాదకులు:
సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు:
ముహమ్మద్ అక్బర్

సంపుటి: 10
సంచిక : 30
వార్షిక చందా 600/-రూ॥

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్‌కు ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను నమకూర్చు గాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాకా! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

ھُوَ الَّذِیۡ جَعَلَ لَکُمُ الَّیۡلَ
لِتَسۡکُنُوۡا فِیۡہِ وَالنَّہَارَ مُبۡصِرًا ؕ
اِنَّ فِیۡ ذٰلِکَ لَاٰیٰتٍ لِّقَوۡمٍ یَّسۡمَعُوۡنَ

(سورۃ یونس، آیت 68)

**అనువాదం:** మీరు విశ్రాంతి పొందుటకు రాత్రిని చేసినవాడే అతడు. పగులును ప్రకాశింప జేయునట్టిది చేసెను. (మాటలు) విను వారి కొరకు దీనిలో నిశ్చయముగా వలు సంకేతములు ఉన్నవి.

**(యూనూస్: 68)**

## నేటి కాలంలో ఇస్లాంపై చేయునటి ఆరోపణలను దూరం చేయడం ప్రతి ఒక్క ముసల్మానుడి కనీస బాధ్యత.

### హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:

జమాఅత్ సభ్యుల పరస్పర ప్రేమానురాగాలు, ఐక్యతను గూర్చి, సభ్యులు ఏకాభిప్రాయాన్ని, ఐక్యమత్యంను కల్గి ఉండాలని నేను గతంలో కూడ అనేక సార్లు తెలియజేశాను. మీరు ఒకే ఉనికిని పోలినట్లు ఉండమని, లేనిచో మీ కంటూ విలువ ఉండదనే బోధనలను అల్లాహ్ తాలా ముసల్మానులకు బోధించాడు. పరస్పరం ఐక్యమత్యంగా ఉండడం కోసమే నమాజ్‌లో ఒకరితో పాటు మరొకరు అంటిపెట్టుకోని నిలబడండి అని ఆదేశించడమైనది. ఫలితముగా విద్యుత్ శక్తి వలే మంచితనం కూడ ఒకరి నుండి మరొకరికి సంక్రమిస్తూ ఉంటుంది. ఒకవేళ విభేదాలు పొడచూపినచో, ఐక్యత లేనిచో దురదృష్ట వంతులు అవుతారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. పరస్పరం ప్రేమానురాగాలతో నడుచుకోండి, ఒకరి కొరకు మరొకరు గోప్యముగా దుఆలు చేయండి. ఒకవేళ ఏ వ్యక్తి అయినా గోప్యముగా దుఆ చేసినచో దేవదూతలు నీకు కూడ ఆ దుఆ వర్తించును గాకా అని ఆశిర్వదించుతాయి. ఇది ఎంత గొప్ప విషయం. ఒకవేళ మానవుని దుఆలు ఫలించకపోయినా కూడ చివరికి దేవదూతల దుఆలైన ఫలిస్తాయి కదా!. పరస్పరం విభేదించు కోకండి అని నేను మీకు చేయు హితోపదేశం చేస్తున్నాను, నచ్చజెబుతున్నాను.

నేను రెండే రెండు విషయాల కోసం అవతరించబడ్డాను. ఒకటి దేవుని ఏకేశ్వరత్వంను అవలంభించండి. రెండవది పరస్పరం ప్రేమానురాగాలతో, సానుభూతితో వ్యవహరించండి. అన్యులకు మహత్యంలా అనిపించే విధముగా మీరు నడిచి చూపండి. ఈ విలక్షణ సుగణమే సహబా రిజ్వానుల్లాహి అజ్మయీన్‌లలో జనిచింది. **కుంతుం అఅదాఅన్ ఫ అల్లఫ బయిన ఖులూబికుం.** (ఆలే ఇమ్రాన్:104) గుర్తుంచుకోండి!. ప్రేమ ఒక అద్భుతం. మరల గుర్తుంచుకోండి!. మీ కోసం ఇష్టపడిన దానిని మీ సోదరుల కోసం ఇష్టపడునట్లుగా మీరందరు మారనంత వరకు అలాంటి వారు నా జమాఅత్ సభ్యులుగా పరిగణించ బడరు. వారు కష్టాలలో, సమస్యలలో చిక్కుకుంటారు. వారి అంతం బాగుండదు. **(మల్ఫూజాత్ సంపుటి 1, పేజి 457, ప్రచురణ 2018, ఖాదియాన్)**

## బాటసారుల పట్ల ఉత్తమముగా వ్యవహరించుమనే ఈ ఒక్క ఆదేశం వలన ప్రపంచం నుండి అనేక అల్లరులను, అలజడులను రూపుమాపవచ్చును. ఎందుకనగా అల్లరులు, గొడవలు శత్రుత్వం వలనే ప్రారంభమవుతాయి.

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు బనీ ఇస్రాయీల్ ఆధ్యాయానికి చెందిన 27వ సూక్తి **వ ఆతి జల్ ఖుర్‌బా హఖ్ఖహూ వల్ మిస్‌కీన వబ్‌నస్సబీలి వలా తుబ్‌జిర్ తబ్‌జీర** ని విశ్లేషిస్తూ ఇలా తెలిపారు.

ఈ సూక్తిలో తెల్పబడిన విషయమేమనగా, ప్రతి వ్యక్తి సంపదలో వారి బంధువులకు, పేదలకు, బాటసారులకు హక్కు ఉంటుంది. బంధువులు ఒక వ్యక్తి సంపాదించుటలో ఎన్నో రకాలుగా సహాయం చేసినవారుగా నిలుస్తారు. అందుకే వారి సంపదలో వారికి కూడ హక్కు ఉంటుంది.....

.... బాటసారుల హక్కు ఎలా ఉంటుదనగా, ఇతడు వేరే ప్రాంతాల వైపు వెళ్ళినప్పుడు వారు ఇతనివట్ల సానుకూలంగా వ్యవహరిస్తారు. కావున ఇతర ప్రాంతాల నుండి వచ్చిన బాటసారుల (వలన వాదుల)కు సహకరించడం అతని బాధ్యత. తద్వారా ఆతిథ్య హక్కు నెరవేర్చబడును. ఇబ్న సబీల్ హక్కులను గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. మీరు ఎప్పుడైన ఏదైన నగరానికి వెళ్ళినప్పుడు మూడు రోజుల ఆతిథ్య హక్కును మీరు కల్గి ఉంటారు. అనుచరులు ఇలా విన్నవించు కున్నారు. ఓ రసూలుల్లాహ్! ఒకవేళ ఆ నగర ప్రజలు ఆతిథ్యం ఇవ్వనిచో ?. అందుకు హుజూర్ (స) బలవంతముగా నైన పొందవచ్చును. (అబూ దావూద్, సంపుటి 3, కితాబుల్ అత్ అమతు బాబ్ మా జాఅ ఫిల్ జియాఫత్) ఇస్లామీయ సాంస్కృతి ఏర్పడిన ప్రాంతాలలో, సమయంలో ఈ హక్కు కొనసాగబడుతుంది. ఎందుకనగా ఆ రోజులలో ఇతరులు కూడ వారి నుండి ఆతిథ్య హక్కును పొందగలరు. ఈ ఆదేశాన్ని ఒకవేళ ప్రపంచమంతట కొనసాగించినచో, హోటల్ మరియు సత్రాల వంటి వాటి వలన పుట్టుకొచ్చే అనేక రకాల చెడులు ప్రపంచం నుండి దూరమైపోతాయి. అత్యున్నత శిక్షణకు ఆధారమైన ప్రపంచ పర్యటన పేదవారికి కూడ చాలా సులువుగా మారుతుంది. కాని బాధకరమైన విషయమేమనగా ముస్లింలే ఈ ఆదేశాన్ని పాటించడం మర్చిపోయారు.

బాటసారుల పట్ల ఉత్తమముగా వ్యవహరించుమనే ఈ ఒక్క ఆదేశం వలన ప్రపంచం నుండి అనేక అల్లరులను, అలజడులను రూపుమాపవచ్చును. ఎందుకనగా అల్లరులు, గొడవలు శత్రుత్వం వలనే ప్రారంభమవుతాయి.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

■ హజ్రత్ అనస్ రజియల్లాహు అన్‌హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. "ఏ ముసల్మానుడైన ఏదైన మొక్కను నాటి నప్పుడు లేదా వ్యవసాయం చేసినప్పుడు వాటి (పొలాలు మరియు పండ్ల చెట్ల) నుండి పశుపక్షాదులు గాని లేక మానవులు గాని తిన్నచో అట్టి ముసల్మాను వ్యక్తికి దాని వలన పుణ్య ఫలము లభిస్తుంది."

■ హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. "ఎవరైతే వ్యవసాయం మరియు పశువుల కావల కోసం కాకుండా తన ఇష్టంమేరకు కుక్కను పెంచుకుంటారో, అట్టి వారి పుణ్యం ప్రతి రోజు ఒక కీరదోస కాయంత తగ్గుతు పోతుంది. "

■ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. "ఎవరైతే వ్యవసాయం మరియు మేకల కాపల కోసం కాకుండా కుక్కను పెంచుకుంటారో ప్రతి రోజు వారి పుణ్య ఫలములో నుండి ఒక కీరదోసకాయ ఫలము తగ్గిపోతుంది.

■ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి ఇలా ఉల్లేఖించారు: హుజూర్ (స) నమాజ్ సల్పుచున్న సమయంలో నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సలాంను తెలుపే వాడిని, అందుకు హుజూర్ (స) నాకు సమాధానం కూడ ఇచ్చేవారు. కాని మేము ఎబిసీనియా ప్రస్థానం నుండి తిరిగి వచ్చిన తరువాత మరల నేను హుజూర్ (స) నమాజ్‌లో ఉండగా సలాంను తెలుపగా, ఈ సారి హుజూర్ (స) సమాధానం ఇవ్వలేదు. కాని (తరువాత) " నమాజ్ కూడ భక్తి శ్రద్ధలతో కూడినది" అని అన్నారు.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఖైబర్ యుద్ధ ప్రస్తావన కొనసాగుతుంది. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ వైపు బయలు దేరుతున్న వివరాలు ఇలా గలవు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నాయకత్వంలో 1600ల మంది త్యాగస్ఫూర్తి గల అనుచరుల సైన్యం మదీనా నుండి బయఘులు దేరినారు. ఆ సైన్యంలో 200ల అశ్వధళం ఉన్నది. కాని బయలు దేరుటకు ముందు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గూడచార బృంధాన్ని ముందుకు పంపారు. ఆపై వారికి సైన్యం కంటే ముందుగా వెళ్ళి మార్గాలను సరిచూసుకోవడం, శత్రువుల సమాచారంను తెలుసుకునే పనిని అప్పగించారు.

---

ఈ ప్రయాణం మధ్యలో కొన్ని అద్భుతమైన ఘట్టాలు వెలుగు చూశాయి. వీటి ద్వారా ఇలాంటి అకస్మత్తుగా తలెత్తిన పరిస్థితులలో కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరుల క్రమశిక్షణ విషయంలో ఎంతటి శ్రద్ధ చూపేవారో తెలుస్తుంది. అంతేగాకా క్రమబద్ధీకరణ, వినయ, విధేయత వంటి సుగుణాలను కల్పించడంలో ఎంతటి ఆసక్తి చూపించేవారో కూడ తెలుస్తుంది.

---

కొంత మంది చరిత్రకారుల దృష్టిలో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి పంపిన సందేశం ఇలా గలదు. మీరు యూదులకు సహాయం చేయకుండా దూరంగా ఉండండి. మీరు ఇస్లాంను స్వీకరించండి. ఖైబర్ ను జయించిన తరువాత ఈ ప్రాంతాన్ని మీకు అప్పగిస్తాము. మరి కొందరి దృష్టిలో ఆ సందేశం ఇలా గలదు. ఇస్లాంను స్వీకరించండి అని నిబంధన లేదు. కాని మీరు కేవలం యూదులకు సహాయం చేయకండి, వారితో మీరు దూరంగా ఉండండి. ఫలితముగా ఖైబర్ యొక్క వార్షిక ఆధాయంలో సగం మీకు ఇవ్వబడును అని పంపినట్లు గలదు.

---

ముంజిలలో స్థిర శిభిరమును ఏర్పాటు చేయలేదు. ఇస్లామీయ సైన్యపు గుడారాల చోటులో మార్పు జరిగింది. ఈ ఘటనకు చెంది ఈ విధమైన ప్రస్తావన గలదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ చేరుకున్న తరువాత ముందుగా ముంజిలహ్‌లో రాత్రి బస చేశారు. ఉదయం వరకు అక్కడే ఉన్నారు.

---

యాకూబీ చరిత్రలో ఖైబర్ కోటలు ఆరు ఉన్నాయి అని గలదు. కాని అందులో నయీమ్ అనే కోట ప్రస్తావన లేదు. వాస్తవానికి ఇతర పుస్తకాలలో ఈ ఖైబర్ యుద్ధ ప్రారంభం ఈ కోట అనగా నయీమ్ నుండే ప్రారంభమైనట్లుగా పేర్కొనడం జరిగింది. జర్కాని 10 కోటలు ఉన్నట్లుగా పేర్కొన్నాడు. ఆ పుస్తకాలన్నింటిని పరిశీలించినచో ఖైబర్ ప్రాంతం మొత్తం మూడు భాగాలలో విభజించబడినట్లు తెలుస్తుంది.

---

అల్లాహ్ తాలా అన్ని రకాల వ్యతిరేకతల నుండి, దాడుల నుండి అహ్మదీయులను కాపాడుగాకా!. మిగిలిన ప్రాంతాలలోని పీడిత అహ్మదీయుల కోసం దుఆలు చేయండి. పీడిత ప్రజానికం కోసం దుఆలు చేయండి. అల్లాహ్ తాలా అందరిని తన రక్షణలో కాపాడుగాకా!. ప్రపంచీకులకు బుద్ధిని ప్రసాదించుగాకా!. శాంతి స్థాపన కోసం అందరు కృషి చేయుదురు గాకా!. అల్లాహ్ తాలా మనకు దుఆలు చేయు భాగ్యాన్ని కల్పించుగాకా!. ఆమీన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 7 ఫిబ్రవరి 2024, ( 7 తబ్లీఘ్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

ఖైబర్ యుద్ధ ప్రస్తావన కొనసాగుతుంది. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ వైపు బయలు దేరుతున్న వివరాలు ఇలా గలవు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నాయకత్వంలో 1600ల మంది త్యాగస్ఫూర్తి గల అనుచరుల సైన్యం మదీనా నుండి బయఘులు దేరినారు. ఆ సైన్యంలో 200ల అశ్వధళం ఉన్నది. కాని బయలు దేరుటకు ముందు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గూడచార బృంధాన్ని ముందుకు పంపారు. ఆపై వారికి సైన్యం కంటే ముందుగా వెళ్ళి మార్గాలను సరిచూసుకోవడం, శత్రువుల సమాచారంను తెలుసుకునే పనిని అప్పగించారు. ఆ బృంధానికి హజ్రత్ అబ్బాద్ బిన్ బిషర్ అన్సారిని నాయకుడిగా నియమించారు. 20 సాఅల ఖర్జూరముల వేతనంగా ఖైబర్ మార్గానికి సంబంధించి ఇద్దరు గైడ్‌లను నియమించారు. 20 సాఅలు అనగా 50 కిలోలు. వారి పేర్లు హసీల్ బిన్ ఖారిజ మరియు అబ్దుల్లాహ్ బిన్ నుఅయిమ్ అని పేర్కొనడం జరుగుతుంది. వీరు ఇరువురు అష్జఅ తెగకు చెందినవారు.

మదీనా నుండి ఖైబర్ ప్రయాణిస్తూ అనేక ప్రాంతాలలో విశ్రాంతి తీసుకుంటూ చివరికి సహ్‌బాఅ ప్రాంతంలో స్థావరాలను ఏర్పాటు చేసుకున్నారు. అక్కడ నమాజ్‌కు సమయం కావడంతో నమాజ్ చదివారు. ఈ క్రమంలోనే బుఖారికి చెందిన ఒక కథనములో సహ్‌బాఅ ప్రాంతంలో హుజూర్ (స) అసర్ నమాజ్ చదివినట్లు పేర్కొనడం జరిగింది. ఆ తరువాత హుజూర్ (స) భోజనంను తెప్పించారు. సైన్యం వద్ద కేవలం సత్తూ పిండి మాత్రమే ఉన్నది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అనుచరులు ఆ సత్తూ పిండినే భుజించారు. కథకుడు ఇలా తెలిపాడు. హుజూర్ (స) మఘ్‌రిబ్ నమాజ్ కోసం ఏర్పాట్లు చేశారు. అనగా హుజూర్ (స) నోటిని పుక్కిలించి ఉమ్మివేయగా, అనుచరులు కూడ పుక్కిలించి ఉమ్మివేశారు. ఆ తరువాత నమాజ్ చదివారు. కాని మరల వజూ చేసుకోలేదు. సహ్‌బాఅ మరియు ఖైబర్ ల మధ్య 12 మైళ్ళ దూరం మాత్రమే ఉన్నది.

ఈ ప్రయాణం మధ్యలో కొన్ని అద్భుతమైన ఘట్టాలు వెలుగు చూశాయి. వీటి ద్వారా ఇలాంటి అకస్మత్తుగా తలెత్తిన పరిస్థితులలో కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరుల క్రమశిక్షణ విషయంలో ఎంతటి శ్రద్ధ చూపేవారో తెలుస్తుంది. అంతేగాకా క్రమబద్ధీకరణ, వినయ, విధేయత వంటి సుగుణాలను కల్పించడంలో ఎంతటి ఆసక్తి చూపించేవారో కూడ తెలుస్తుంది.

ఇలాంటి ఒక ఘటన ఇక్కడ ప్రస్తావించడం జరుగుతుంది. ఒక రాత్రి సైన్యం ముందు నుండి ఏదో మిరిమిట్లు గొల్పునట్టి వస్తువు వెళ్ళు చున్నది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆందోళనకు గురైనారు. విషయం తెలుసుకోగా, ఇస్లామీయ సైనికులలో ఒకరు సైన్యాన్ని కాదని అందరి కంటే ముందుగా ప్రయాణిస్తున్నాడని తెలిసింది. అతడు తలకు ధరించిన కవచం వెండిదైనందున అది తళతళ మెరుస్తుంది. ఆ సైనికుని పేరు అబూ అబస్ రజి. అతనిని నా వద్దకు తీసుకరండి అని హుజూర్ (స) ఆదేశించారు. హజ్రత్ అబూ అబస్ రజి ఇలా తెలియజేశారు. అందుకు నేను, నేను పొరపాటు చేశాను, కావున నా విషయంలో ఏదైన సూక్తి అవతరించినదా? అని భయపడ్డాను. కావున బయపడుతూ భయపడుతూ హుజూర్ (స) సన్నిధికి చేరుకున్నాను. సైన్యాని కాదని నీవు ఎందుకు ముందుగా వెళ్ళుచున్నావు? అని హుజూర్ (స) ప్రశ్నించారు. మొత్తానికి అతడు ఏదో ఒక

కారణాన్ని చెప్పాడు. హుజూర్ (స) అతనికి సైన్యంతోనే కలిసి ప్రయాణించుము అని నచ్చ జెప్పారు. ఆ తరువాత హుజూర్ (స) అతనితో ఇతర విషయాలను గూర్చి మాట్లాడారు. యుద్ధంలో పాల్గొనడానికి వచ్చిన సహబాలలో ఆహారం లేకుండ వచ్చిన వారిలో ఈ సైనిక సహబా ఒకరు. వీరు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోని ఓ దైవ ప్రవక్తా! నా వద్ద తినడానికి ఏమిలేదు. నా భార్య పిల్లలకు కూడ ఇంట్లో ఏమి లేదు అని విన్నవించుకున్నాడు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఒక దుప్పటిని అతనికి ఇచ్చారు. ఈ పేద అనుచరుడు ఆ దుప్పటిని తీసుకోని బజార్‌కు వెళ్ళాడు. ఇది దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి దుప్పటి అని తెలియజేసి, దానిని 8 దిర్హాంలకు విక్రయించాడు. 2 దిర్హాంలతో కుటుంబ సభ్యుల కోసం కావలసిన ఆహార పదార్థాలను తీసుకున్నాడు. ఖర్చు చేశాడు. మరో 2 దిర్హాంలతో ప్రయాణ సామాగ్రిని తీసుకున్నాడు. 4 దిర్హాంలతో తనకోసం మరొక దుప్పటిని కొనుగోలు చేశాడు. తిరిగి సైన్యంలో చేరిపోయాడు. ఒకానొక సందర్భంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని " నీకు నేను ఒక దుప్పటి ఇచ్చాను కదా? అది ఎక్కడ ఉన్నది? అని అడిగారు. అందుకు ఆ అనుచరుడు నేను దానిని అమ్మివేశాను. ఆ తరువాత వచ్చిన డబ్బులతో ఫలాన వస్తువులను కొనుగోలు చేశానని వివరణ ఇచ్చాడు. అబూ అబస్ రజి సమాధానం విన్న తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నవ్వుతూ ఇలా అన్నారు.

ఓ అఅబూ అబస్! ప్రస్తుతం మీరు చాలా పేదరికంలో ఉన్నారు. నా ప్రాణాలు అరచేతిలో ఉన్నటు వంటి అల్లాహ్ ప్రమాణం! ఒకవేళ నీవు ప్రాణాలతో ఉన్నచో, సుదీర్ఘమైన జీవితాన్ని పొందినచో, కొంత కాలం తరువాతనే నీవు చూస్తావు. మీ తినుబండార పదార్థాలలో చాలా వృద్ధి కల్గును. మీ కుటుంబాల నిత్యవసర వస్తువులు కూడ అధికముగా సమకూర్చబడును. మీ వద్ద చాలా ఎక్కువగా దిర్హాంలు, దీనారులు ఉండును. బానిసలు కూడ అధికముగా ఉంటారు. కాని ఇవన్నియు మీ కొరకు మేలును కల్గించవు.

హ్రజత్ అబూఅబ్‌స రజి గారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ భవిష్యవాణిని తన కన్నులారా చూశారు. వారు రజి ఇలా అనేవారు. దైవ ప్రమాణం! హుజూర్ (స) తెల్పిన విధముగానే అన్ని జరిగాయి.

అబూ అబ్‌స రజి గారి పరిచయం ఇలా గలదు. వీరి అసలు పేరు అబ్దుల్ ఉజ్జా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ పేరును మార్చుతూ అబ్దుర్రహ్మాన్ అని నామకరణం చేశారు. వీరు 70 సం॥ జీవితాన్ని పొందారు. హ్రజత్ ఉస్మాన్ రజి గారి ఖిలాఫత్ కాలంలో మృతి చెందారు. హ్రజత్ ఉస్మాన్ రజి గారు వీరి జనాజ నమాజ్‌ను చదివించారు. ఆ తరువాత జన్నతుల్ బఖీలో సమాధి చేశారు. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ ఘత్ఫాన్ తెగవైపు కూడ శాంతి సందేశాన్ని పంపారు.

ఇప్పుడు ప్రస్తావించిన ఆంశంను చూసినచో, ఖైబర్ వైపు ప్రయాణిస్తూ, సహ్‌బా ప్రాంతంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బస చేశారు. అసర్ , మఘ్‌రిబ్, ఇషా నమాజ్‌లను అక్కడే చదివారు. ఈ ప్రాంతం ఖైబర్ నుండి 12 మైళ్ళ దూరంలో ఉన్నది. నమాజ్ చదివిన తరువాత ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇద్దరు గైడ్‌లను పిలిచారు. వారికి యుద్ధ వ్యూహంను గూర్చి తెల్పుచూ ఇలా అన్నారు. నేను ఖైబర్ మరియు సిరియా ప్రాంతాల మధ్యలో ఉండి ఖైబర్‌పై దాడి చేయాలను కుంటున్నాను. తద్వారా ఖైబర్ ప్రజలు సిరియాకు పారిపోకుండా ఉంటారు. అదే విధముగా ఖైబర్ మరియు బనూ ఘత్ఫాన్ తెగల మధ్యలో కూడ సైన్యాన్ని నియమించాలను కుంటున్నాను. తద్వారా ఆ తెగల ప్రజలు ఈ యూదుల సహాయానికి రాకుండా అడ్డుకోవచ్చును అని అన్నారు. కావున హసీల్ అనే ఒక గైడ్ ఖైబర్‌కు చేరుకోవడానికి గల అనేక మార్గాలు కలిసే ఒక లోతట్టు ప్రాంతానికి ముస్లిం సైన్యాన్ని తీసుకవెళ్ళాడు. హుజూర్ (స) అతనిని ఆ దారుల పేర్లను అడిగి తెలుసుకోగా, అతడు హజన్, షాష్, హాతిబ్ వంటి కొన్ని పేర్లు చెప్పాడు. వాటి అర్థంను చూసినచో ఇరుకు, కఠినం, బాధ, ఇబ్బంది వంటి అర్థాలు వస్తాయి.

మర్‌హబ్ అనే మరొక పేరు కూడ చెప్పాడు. దాని అర్థం విశాలత, సంవృద్ధి అని వస్తుంది. కావున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ మార్గదర్శకంలో శుభసూచకముగా భావిస్తూ మర్‌హబ్ అనే దారిని ఎంచుకున్నారు.

బనూ ఘత్ఫాన్ తెగవారు ఖైబర్ ప్రజలకు సహాయం చేస్తామని వాగ్దానం చేసినట్లు, అంతేగాకుండా ఇస్లామీయ సైన్యం ఖైబర్ చేరుకోవడానికి ముందే మార్గమధ్యలో ఇస్లామీయ సైన్యంపై దాడి చేయుటకు 4000ల మంది సైన్యంతో వస్తున్న విషయం ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసింది. బనూ ఘత్ఫాన్ తెగవారు తమ వీరవంతులైన సైన్యాధ్యక్షులు తులైహా బిన్ ఖువైలద్ మరియు ఉయైయినా బిన్ హిస్న్ నేతృత్వంలో సుమారు 1000 మంది సైనికులను ముందే ఖైబర్‌కు పంపినది. ఆ సైన్యం ఖైబర్ కోటల వరకు చేరుకున్నది. ఇప్పుడు మరో 4000ల సైన్యం ఇస్లామీయ సైన్యాన్ని మధ్యలో అడ్డుకోవడానికి, తమ ఉద్దేశంలో ఇస్లామీయ సైన్యాన్ని అంతం చేయడానికి బయలుదేరింది. మార్గమధ్యలో ఉన్నది. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ ఘత్ఫాన్ తెగవారితో సంప్రదింపులు జరిపారు. ఈ క్రమంలో వారివైపు ఒక లేఖను కూడ పంపారు. ఆ లేఖలో ఇలా వ్రాసారు. మాకు ఖైబర్ ప్రజలకు జరుగుతున్న ఈ యుద్ధంలో మీరు అనగా బనూ ఘత్ఫాన్ తెగ వారు దూరంగా ఉండండి. ఖైబర్‌పై నాకు విజయాన్ని అందిస్తానని అల్లాహ్ తాలా నాతో స్పష్టమైన వాగ్దానం చేశాడు.

కొంత మంది చరిత్రకారుల దృష్టిలో ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి పంపిన సందేశం ఇలా గలదు. మీరు యూదులకు సహాయం చేయకుండా దూరంగా ఉండండి. మీరు ఇస్లాంను స్వీకరించండి. ఖైబర్ ను జయించిన తరువాత ఈ ప్రాంతాన్ని మీకు అప్పగిస్తాము. మరి కొందరి దృష్టిలో ఆ సందేశం ఇలా గలదు. ఇస్లాంను స్వీకరించండి అని నిబంధన లేదు. కాని మీరు కేవలం యూదులకు సహాయం చేయకండి, వారితో మీరు దూరంగా ఉండండి. ఫలితముగా ఖైబర్ యొక్క వార్షిక ఆధాయంలో సగం మీకు ఇవ్వబడును అని పంపినట్లు గలదు. కాని 1600ల మంది ముస్లిం సైన్యంకు భిన్నముగా తమ వద్ద ఉన్నటు వంటి 15000ల వీరసైనికులు, దృఢమైన కోటలను చూసుకొని తలపొగరుగా ఉన్నటు వంటి వారు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సంధితో కూడిన రాయబారాన్ని త్రోసిపుచ్చారు. అయినా కూడ ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖజ్‌రజ్ తెగకు చెందిన నాయకుడు మరియు స్వచ్ఛత గల ప్రముఖ అనుచరుడైన హ్రజత్ సఅద్ బిన్ ఉబాదహ్ రజిను ఘత్ఫాన్ తెగ సైన్యాధ్యక్షుడైన ఉయైయినా వైపు రాయబారిగా పంపారు. ఇతడు బనూ ఘత్ఫాన్ తెగకు చెందిన 1000 మంది సైనికులకు నాయకత్వం వహిస్తూ అప్పటికే ఖైబర్ కోటలలో ఉన్నటు వంటి యూద నాయకుడు మర్‌హబ్ వద్ద ఉన్నాడు. హ్రజత్ సఅద్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తరుపున రాయబారిగా వచ్చిన విషయం ఉయైయినాకు తెలిసి నప్పుడు అతడు వారిని కోటలోకి తీసుకరావడానికి బయలు దేరినాడు. కాని ముసల్మానుల ఈ రాయబారిని కోటలోపలికి తీసుకరావడానికి మర్‌హబ్ అభ్యంతరం తెలిపాడు. అందుకు కారణం ఆ రాయబారి కోటలోకి ప్రవేశించే మార్గన్ని ఎక్కడ చూస్తాడో అనే భయం. కాని ఉయైయినా మాత్రం కోటలో ఉన్నటు వంటి తమ సైనిక బలం మరియు యుద్ధ సన్నహాలు, ఆయుధాలను అట్టి ముసల్మాను రాయబారికి చూపించాలని భావించాడు. కాని మర్‌హబ్ పదే పదే తిరస్కరించడం వలన ఉయైయినా హ్రజత్ సఅద్ రజిను కలవడానికి కోట బయటకు వచ్చాడు. హ్రజత్ సఅద్ రజి ఉయైయినాకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి సందేశాన్ని "అనగా ఖైబర్‌పై విజయాన్ని సాధిస్తారు అని అల్లాహ్ వాగ్దానం చేశాడు. కావున మీరు ఇక్కడి నుండి వెళ్ళిపోండి. యుద్ధం నుండి దూరం ఉండండి. ఖైబర్‌ను జయించిన తరువాత ఖైబర్‌కు చెందిన వార్షిక ఆధాయంలో సగం ఖర్జూర ఫలములను ప్రతి ఫలముగా మీకు అందిస్తాము" ను అందించారు. అందుకు ఉయైయినా హ్రజత్ సఅద్ రజి ఇలా అన్నాడు. మేము మా మిత్రులను ఏ విధముగా వదులు కోలేము. మీకు బలం ఎంతో మాకు బాగా తెలుసు. ఈ యూదులు దృఢమైన కోటలను కల్గియున్నారు. వారి సైన్యం ఎక్కువగా యువతతో నిండియున్నది. వారి వద్ద చాలా ఎక్కువగా ఆయుధాలు ఉన్నాయి. ఒకవేళ మీరు యుద్ధం చేసినచో మీరందరు మృతువాత పడుతారు. వీరు విజయం సాధించిన ఖురైష్‌ల వలే (బలహీనులు) కారు వీరు. ఆపై ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నా ఈ సందేశాన్ని అందించుము అని అన్నాడు. అతని అహంకారపూరిత సమాధానంపై హ్రజత్ సఅద్ రజి ఉయైయినాతో ఇలా అన్నారు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తప్పకుండా మీ వద్దకు మీ కోటలోపలికి ప్రవేశించెదరు. ఇప్పుడు మేము మీ ముందు ప్రస్తావించిన ప్రస్తావనను అప్పుడు మీరు మా ముందు ప్రస్తా వించెదరు. కాని అప్పుడు ఖడ్గాలు తప్ప మరే సమాధానం ఉండదు అని నేను సాక్ష్యమిస్తున్నాను. అనగా యుద్ధం తప్పక జరుగుతుంది అని అర్థం. ఓ ఉయైయినా! మేము మదీనాలో ఉన్న యూదుల ప్రాంగణంలోకి ప్రవేశించి చూశాము. వారు చాలా దారుణమైన స్థితిలో నాశనమైపోయినా దృశ్యాన్ని కూడ మేము చూశాము.

ఆ తరువాత హ్రజత్ సఅద్ రజి అక్కడి నుండి తిరిగి వచ్చారు. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో జరిగినదంతయు వివరముగా తెలిపారు. ఆపై ఎంతో వినమ్రతతో ఇలా విన్నవించుకున్నారు. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! అల్లాహ్ తాలా మీతో చేసిన వాగ్దానంను తప్పకుండా పూర్తి చేయును. తన ధర్మంనకు విజయాన్ని ప్రసాదించును. ఆ మూర్ఖుడికి అనగా ఉ

యియైనాకు ఆ సమయంలో ఒక్క ఖర్జూర పండు కూడ ఇవ్వబడదు. ఓ దైవ ప్రవక్త! ఒకవేళ ఖడ్గాలతో యుద్ధమే జరిగినచో గతంలో ఖందకం యుద్ధంలో పారిపోయినట్లుగా అతడు తప్పకుండా ఆ యూదులను వీడి తమ తెగవారి వద్దకు పారిపోవును. ఖందకం యుద్ధంలో కూడ ఈ తెగవారు 6000ల మంది సైనికులతో ఖురైష్‌లకు సహాయం చేయుటకు వచ్చారు. కాని అక్కడి నుండి పారిపోవలసిన పరిస్థితికి వారికి ఏర్పడింది. దేవుని ఆగ్రహం మరియు ఘత్ఫాన్ ప్రజలు పారిపోయినా ప్రస్తావన కూడ గలదు.

అందుకు ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. నుసిర్‌తు బిర్రుఉబి అనగా ప్రభావశీలతతో నాకు సహాయం చేయడం జరిగింది. ఆ ఘటన ఇక్కడ మరొకసారి ఘత్ఫాన్ సైన్యం విషయంలో చోటు చేసుకున్నది.

ముందు ప్రస్తావించబడినట్లుగా బనూ ఘత్ఫాన్‌కు చెందిన 4000 మంది సైనికులు ఇస్లాం సైన్యంపై దాడి చేయుటకు వెంబడించసాగారు. ముసల్మానులను ఎలాగైన ఖైబర్‌కు చేరకుండా అడ్డుకోవాలని చూశారు. కాని దేవుని మహిమానిత్యం మరొకసారి ప్రదర్శించబడింది. అనగా ఘత్ఫానీయుల సైన్యం ఒక్కసారి వెనుదిరిగి, తమ కుటుంబీకుల వైపు పారిపోయింది. జీవిత రచయితలు, చరిత్రకారులు పొందుపర్చిన విషయమేమనగా, ఘత్ఫానీయుల సైన్యాధ్యక్షుడు తన వెనకాల నుండి ఒక గట్టి పిలుపును విన్నాడు. ఆ పిలుపు ఏమిటనగా ముసల్మానుల ఒక సైనిక బృంధం వారు లేరని తెలుసుకొని వారి కుటుంబాలపై దాడి చేసి వారి సంపదను, వారి ఇళ్ళను, వారి పశువులను ఊచకోత కోస్తున్నారు. వారి సంపదను, వారి మహిళలను, వారి పిల్లలను ఖైదీలుగా బంధించ నున్నారు. ఆ పిలుపు వినబడగానే ఆ సైనికులు వెంటనే వెనుదిరిగారు. యూదులకు సహాయం అందించుటకు ముందుకు వెళ్ళలేదు. ఇది ఒక దైవిక సహాయం. అల్లాహ్ మహిమ వలన వినిపించిన పిలుపు.

(సీరత్ ఇన్‌సైక్లోపీడియా, సంపుటి 8, పేజి 346-348, దారుస్సలాం)(షరా జర్కాని, సంపుటి 3, పేజి 245, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)(ఫతహ్ ఖైబర్ బిప్మీయిల్, పేజి 76,90-91 నఫీస్ అకాడమీ కరాచి)(దాయిరే మాఆరుఫ్, సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 8, పేజి 376,378,379, బజమే ఇక్బాల్ లాహోర్)( సహి బుఖారి, కితాబుల్ వజూ, బాబ్ మన్ ముజ్‌మిజ్ మినస్సౌఖ్ వలం యత వజా హదీస్ 209)(ఇమ్తిఅ అస్మాఅ సంపుటి 10, పేజి 56, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)(ఉసదుల్ ఘాబా సంపుటి 3, పేజి 428, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)(కితాబుల్ మఘాజి వఖ్ది సంపుటి 2, పేజి 135 అనువాదం)

చారిత్రక గ్రంథాలలో ఘత్ఫాన్ సైనికుల సంఖ్యలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ముందుగా ఒక పుస్తకం ఆధారముగా బనూ ఘత్ఫాన్‌కు చెందిన 1000 మంది సైనికులు తన సైన్యాధ్యక్షుడైన ఉయైయినా బిన్ హసన్ నాయకత్వంలో యూదుల సహాయం చేయడం కోసం ఖైబర్ కోటలలో ఉన్నారని చెప్పడం జరిగింది. కొన్ని మరికన్ని పుస్తకాలలో వారి సంఖ్య వెయ్యికాదు నాలుగు వేలు అని పేర్కొనడం జరిగింది.

(కితాబుల్ ముఘాజి వఖ్ది, సంపుటి 2, పేజి 135, అనువాదం) (సీరత్ ఇన్‌సైక్లోపీడియా సంపుటి 8, పేజి 357, దారుస్సలాం)

అదే విధముగా మరికొన్ని జీవిత పుస్తకాలలో " ఉయైయినా నేతృత్వంలో బనూ ఘత్ఫాన్‌కు చెందిన 4000ల సైన్యం ఖైబర్ వైపు వస్తున్నప్పుడు మార్గమధ్యలోనే ఆ౦ హజ్రత్‌సల్లల్లాహు అలైహి వసల్లం గారి రాయబార బృంధంతో ఉయైయినాకు చర్చలు జరిగాయి. ఆ తరువాత మార్గమధ్యలోనే దేవుని మహత్యం వలన ఆ 4000ల మంది సైనికులు తమ తమ ఇళ్ళకు తిరిగి వెళ్ళారు " అని గలదు.

(సీరత్ ఇబ్నే హష్షామ్, పేజి 694, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహ్రూత్)( షరా జర్కాని సంపుటి 3, పేజి 252, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహ్రూత్)

సీరత్ ఇబ్నే హష్షామ్‌లో ఈ విధముగా పొందుపర్చడం జరిగింది.

మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ వైపు తమ ప్రయాణాన్ని కొనసాగించారు. సాయంత్రం వేళ చీకటి సమయంలో ఖైబర్ కోటలు కనపడగానే హుజూర్ (స) అనుచరులతో ఇలా అన్నారు: ఆగండి!. అనుచరులందరు ఆగిపోయారు. అప్పుడు ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా దుఆ చేశారు.

అల్లాహుమ్మా రబ్బుస్సమవాతి స్సబ్అ వమా అజ్‌లల్‌న వ రబ్బుల్ అర్‌జీన స్సబ్అ వమా అఖ్‌లల్‌న వ రబ్బుష్షైయాతీన వమా అజ్‌లల్‌న వ రబ్బ ర్రియాహ్ వమా అజ్‌రైన ఫ ఇన్నా నస్‌అలక మిన్ ఖైరి హాజిహిల్ ఖర్‌యతి వ ఖైరిన్ అహ్‌లిహా వ నవూజుబిక మిన్ ష్షర్రిహా వష్షర్రి మా ఫీహా అఖ్‌దిమూ బిస్మిల్లాహ్.

ఓ ఏడు ఆకాశముల మరియు వాటి నీడన ఉన్న ప్రతీ ఒక్కదాని సంరక్షకుడా!, ఓ ఏడు భూమండలాల మరియు వాటిలో ఉన్నటు వంటి ప్రతి ఒక్కదాని సంరక్షకుడా! ఓ షైతానీ మరియు దాని చేత మార్గభ్రష్టులైన వారి ప్రభువా!, ఓ గాలి మరియు గాలిలో ఎగిరే ప్రతి ఒక్క వస్తువు ప్రభువా!. ఓ అల్లాహ్! మేము ఈ నగరము మరియు దాని ప్రజల నుండి మేలును కోరుకుంటున్నాము. ఈ నగరము మరియు ఈ నగర ప్రజల దుష్టత్వముల నుండి నీ శరణు వేడుకుంటున్నాము. ఆ తరువాత ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. అల్లాహ్ పేరును స్మరించు కుంటూ ముందుకు నడవండి.

(సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పేజి 118, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

మరల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రయాణంను ప్రారంభించారు. చివరికి మంజిలా వరకు చేరుకున్నారు. ఆ ప్రాంతం ఖైబర్‌కు చెందిన సంత. ఈ సంత యుద్ధం తరువాత హజ్రత్ జైద్ బిన్ సాబిత్ రజికు యుద్ధ భాగంగా లభించినది. హుజూర్ (స) ఆ రాత్రి ఈ మంజిలా ప్రాంతంలోనే అనగా ఖైబర్‌కు చెందిన సంతలోనే గడిపారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమపై దాడి చేస్తారని యూదులు ఊహించలేక పోయారు. ఎందుకనగా యూదులకు తమ కోటలు, సైన్యం, అసంఖ్యాకమైన ఆయుధాలపై చాలా గర్వం ఉండెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమవైపు వస్తున్నారని యూదులకు తెలియగా, ప్రతిరోజు 10 వేల మంది సైనికులు కోట బయటికి వచ్చి వరుస క్రమంలో నిలబడేవారు. ఆపై ఒక్కసారి చూడండి! ఏమిటి? ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం ) మాపై సైనిక దాడి చేస్తారా?. అసాధ్యం అని అనేవారు. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి సమీపంనకు చేరుకునే వరకు వారు తెలుసుకోలేక పోయారు. చివరికి ఉదయమైనది. రాత్రివేళలోనే చేరుకున్నారు. మొత్తానికి ఉదయం వేళ యూదులు తమ తమ పనుల కోసం తట్టలు, బుట్టలు, పారలు వంటి సామాగ్రితో కోట బయటికి వచ్చారు. అప్పుడు వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూడగానే పారిపోయి కోటలో దాక్కున్నారు.

(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పేజి 118, 119 దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)

హజ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్‌కు రాత్రివేళ చేరుకున్నారు. హుజూర్(స) ఎప్పుడైన ఏ జాతి వద్దకైన రాత్రి వేళ చేరుకున్నచో ఉదయం వరకు దాడి చేసేవారు కాదు. ఉదయం వేళ యూదులు తమ తట్టలు, పారలను తీసుకోని కోట బయటికి వచ్చారు. అప్పటివరకు వీరు చేరుకున్నారు. మొత్తానికి రాత్రివేళ హుజూర్ (స) దాడి చేయలేదు. ఉదయం వేళనే దాడి చేయాలని నిశ్చయించుకున్నారు. మరోవైపు వారు హుజూర్ (స)ను చూడడంతో ఇలా అన్నారు. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) అల్లాహు ప్రమాణం! ముహమ్మద్ మరియు సైన్యం. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు.

ఖరిబత్ ఖైబరు ఇన్నా ఇజా నజల్‌నా ఇజ్ బిసఅతి ఖౌమిన్ ఫసాఅ సబాహుల్ ముంజరీన . అనగా ఖైబర్ నాశనమై పోయింది. మేము ఏ తెగ వారి ఇళ్ళముందుకు చేరుకున్నచో భయపెట్టువారి ఉదయం భయంకరముగా ఉంటుంది.

(సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ ఘజ్వా ఖైబర్ హదీస్ 4197)

ముంజిలలో స్థిర శిభిరమును ఏర్పాటు చేయలేదు. ఇస్లామీయ సైన్యపు గుడారాల చోటులో మార్పు జరిగింది. ఈ ఘటనకు చెంది ఈ విధమైన ప్రస్తావన గలదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ చేరుకున్న తరువాత ముందుగా ముంజిలహ్‌లో రాత్రి బస చేశారు. ఉదయం వరకు అక్కడే ఉన్నారు.

హజ్రత్ హుబ్బాబ్ బిన్ ముంజిర్ రజి హుజూర్ (స) వద్దకు చేరుకోని ఈ విధముగా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మీరు ఇక్కడ అనగా ముంజిలలో బస చేయమని ఒకవేళ అల్లాహ్ తాలా ఆదేశించినచో మాకు ఎలాంటి అభ్యంతరం లేదు కాని, ఒకవేళ ఇది మీ నిర్ణయమే అయినచో ఈ విషయంలో మేము ఒక సలహా ఇవ్వాలను కుంటున్నాము. అందుకు హుజూర్ (స) ఇది నా నిర్ణయమే అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హజ్రత్ హుబ్బాబ్ రజి ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ (స) మీరు వారి కోటలకు చాలా దగ్గరలో ఉన్నారు. వారి తోటల ముందు ఉన్నారు. ఈ ప్రాంతంలో శబ్దాలు అధిక వస్తుంటాయి. నతాత్ ప్రజల గూర్చి నాకు తెలుసు. వారి బాణాలు చాలా దూరం వరకు చేరుకుంటాయి. విల్లు విద్యలో వారికి సరిపాటి ఎవరు లేరు. పైగా వారు ఎత్తుగల ప్రాంతంలో ఉన్నారు. వారి బాణాలు మనవైపు చాలా వేగంగా దూసుక రావచ్చును. వారి రాత్రి వేళ దాడుల నుండి కూడ మనం సురక్షితముగా లేము. వారు ఖర్జూరపు చెట్లలో దాక్కుంటారు. కావున నా విన్నపం ఏమిటనగా మీరు ఇక్కడి నుండి ఇతర ప్రాంతానికి వెళ్ళగలరు. అందుకు హుజూర్ (స) ఇలా

అన్నారు. నీవు చాలా మంచి సలహాను ఇచ్చావు. కాని మనం ఈ రోజు తప్పకుండా వారితో యుద్ధం చేద్దాం. ఆ తరువాత రక్షణ కార్యకలాపాలకు ఇంచార్జ్‌గా ఉన్నటు వంటి ముహమ్మద్ బిన్ మస్‌లమ రజిను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పిలిపించారు. వారితో ఇలా అన్నారు. వారి కోటలకు కొంత దూరంలో నా కొరకు ఒక సురక్షితమైన ప్రాంతాన్ని సిద్ధం చేయుము. ముహమ్మద్ బిన్ మస్‌లమా రజి కొంత దూరం నడుస్తూ, నడుస్తూ రజీఇ ప్రాంతానికి చేరుకున్నారు. ఆ ప్రాంతం ఖైబర్ మరియు ఘత్ఫాన్ తెగల మధ్య గలదు. ఆ ప్రాంతం నుండి తిరిగి వచ్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా విన్న వించుకున్నారు. ఓ దైవ ప్రవక్తా సల్లల్లాహు అలైహి వసల్లం! నేను మీ కోసం ఒక ప్రాంతాన్ని చూశాను. అందుకు హుజూర్ (స) అల్లాహ్ శుభములతో ఆ ప్రాంతానికి నడువుము అని అన్నారు. కాని అంతకు ముందు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ రోజు యుద్ధం ఈ ప్రాంతం నుండే చేద్దాం అని తెలిపారు. కావున సాయంత్రం యుద్ధం ముగిసిన తరువాత ఆ నూతన ప్రాంతానికి సైన్యం నివాసాన్ని మార్చింది.

(ఇమ్తిఅల్ అస్మా సంపుటి 9, పేజి 231, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహ్‌రూత్)(సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పేజి 119, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)(సుబూలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 5, పేజి 130, అనువాదం జవారియా పబ్లికేషన్స్ లాహెూర్) (సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్ పేజి 694, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)

ఖైబర్‌కు చెందిన వివిధ కోటలను పంపకాలు చేసిన విషయాన్ని కూడ ప్రస్తావించడం తప్పనిసరి. ఎందుకనగా ఈ యుద్ధం కోటల ఆధారంగానే జరిగింది. అవి ఒకదాని తరువాత మరొకటి జయింప బడ్డాయి. నిజానికి ఆ కోటల సంఖ్యలోనే కాకుండా వాటి పేర్లలో కూడ భిన్నాభిప్రాయాలున్నాయి. అంతేగాకా ఈ యుద్ధ సంఘటనలను కొన్ని పుస్తకాలు కేవలం కొన్ని కోటలకు మాత్రమే ఆపాదించాయి. కాని ఇతర కొన్ని పుస్తకాలలో ఇతర కోటలకు కూడ ఆపాదించడం జరిగింది. ఖైబర్ యొక్క భౌగోళిక చిత్రపటమును ఆధారం చేసుకోని ఖైబర్ కోటల ప్రస్తావన ఇలా గలదు.

యాకూబీ చరిత్రలో ఖైబర్ కోటలు ఆరు ఉన్నాయి అని గలదు. కాని అందులో నయీమ్ అనే కోట ప్రస్తావన లేదు. వాస్తవానికి ఇతర పుస్తకాలలో ఈ ఖైబర్ యుద్ధ ప్రారంభం ఈ కోట అనగా నయీమ్ నుండే ప్రారంభమైనట్లుగా పేర్కొనడం జరిగింది. జర్కాని 10 కోటలు ఉన్నట్లుగా పేర్కొన్నాడు. ఆ పుస్తకాలన్నింటిని పరిశీలించినచో ఖైబర్ ప్రాంతం మొత్తం మూడు భాగాలలో విభజించబడినట్లు తెలుస్తుంది. నతాత, షఖ్ఖ మరియు కతీబా. ఈ మూడు భాగాలలో 8 కోటలు ఈ క్రింద పేర్కొనట్లుగా ఉన్నట్లు పొందుపర్చడం జరిగింది. నతాత భాగంలో 3 కోటలు ఉన్నాయి. అనగా నయీమ్, సఅబ, జుబైర్. ఈ కోట పేరు ఖుల్ల. కాని ఈ కోట హ్రజత్ జుబైర్ బిన్ అవ్వామ్ రజి భాగంలో వచ్చినందున ఈ కోటకు జుబైర్ కోట అని తరువాత నామకరణం చేయడమైనది. షఖ్ఖ భాగంలో 2 కోటలు ఉన్నాయి. వాటి పేర్లు ఉబై మరియు బిరిఅ లేదా కొందరు నజర్ అని పేర్కొన్నారు. కతీబాలో 3 కోటలు ఉన్నాయి. వాటి పేర్లు ఖమూస్, వతీహ్, సులాలిమ్.

(షరఅజర్కానిల్ అలామతు జర్కాని, సంపుటి 3, పేజి 264-266, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహ్‌రూత్)(ఘజ్వాయే నబీ సల్లల్లాహు అలైహి వసల్లం అబుల్ కలామ్ ఆజాద్, పేజి 162-163)(అత్తబ్ఖాత్ ఇబ్నే సఅద్ సంపుటి 2, పేజి 81, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)

ఈ యుద్ధానికి చెందిన వివరణలు ఇలా ఉన్నాయి. యుద్ధం ప్రారంభించడానికి ముందు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను ఉద్దేశించి ఇలా ప్రసంగించారు.

శత్రువులతో పోరాడాలనే కోరికను కల్గి ఉండకూడదు. అల్లాహ్ తాలా నుండి క్షేమాన్ని యాచించుము. మీరు ఎలాంటి సమస్యలో చిక్కు కుంటారో మీకు తెలియదు. మీరు శత్రువుల ముందుకు వచ్చినప్పుడు ఈ దుఆ చేయండి.

అల్లాహుమ్మా అంత రబ్బునా వ రబ్బుహుం వ నవాసీహుం బియదిక వ ఇన్నమా తఖ్‌తులు హుం అంత.

ఓ అల్లాహ్! నీవే మా సంరక్షకుడవు. మరియు వారికి కూడ ప్రభువు. వారి మెడలు, మా మెడలు నీ చేతిలోనే ఉన్నాయి. నీవే వారిని హతమార్చుము.

(సుబూలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 5, పేజి 119-120 దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)

ఆ తరువాత ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధంను ప్రారంభించండి అని ఆదేశించారు. ఆపై అనుచరులు ఓర్పుతో వ్యవహరించాలి అని హితోపదేశం చేశారు. ముందుగా నయీమ్ కోటను ముట్టడి చేశారు. ఈ కోట అన్నిటికంటే చాలా దృఢమైనది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో భీకరమైన యుద్ధం చేశారు. నతాత్ ప్రజలు కూడ విరోచితముగా పోరాడినారు. అట్టి దాడులను అనుచరులు ధీటుగా అడ్డుకున్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రెండు శరీర కవచాలను, ఒక తల కవచమును ధరించి ఉన్నారు. జరిబ్ గుర్రంపై స్వారి చేశారు. జరిబ్ హుజూర్ (స) గుర్రం పేరు. హుజూర్ (స) చేతిలో భర్చి మరియు ఢాలు ఉన్నాయి. శత్రువులు నిరంతరాయంగా బాణాలు సంధిస్తూనే ఉన్నారు. కాని ముసల్మానులు మాత్రం సమయానుకూలంగా బాణాలు సంధించారు. ఎందుకనగా వారి వద్ద బాణాలు తక్కుగా ఉన్నాయి. కొన్ని సందర్భాలలో క్రిందపడిన యూదుల బాణాలనే తిరిగి వారిపై సంధించారు.

ఈ యుద్ధంలో హ్రజత్ మహ్‌మూద్ బిన్ ముస్‌లమా రజి గారి వీరమరణపు ప్రస్తావన గలదు. హ్రజత్ ముహ్‌మూద్ బిన్ ముస్‌లమా రజి ఆలసిపోయారు. ఆయుధాలు భారంగా అనిపించాయి. మరోవైపు వేసవి తాపం భయంకరముగా ఉన్నది. కావున వారు నయీమ్ కోట గోడ యొక్క నీడలో సేద తీరుటకు కూర్చున్నారు. యూద నాయకుడైన మర్‌హబ్ వారిని చూసి వారిపై ఒక విసురరాయిని వేశాడని కథనములో గలదు. కనాన బిన్ రబీఈ పడేశాడని మరొక కథనములో గలదు. పై నుండి పడేసాడు. కావున ఆ రాయి వారి తలపై పడింది. ఫలితముగా తల యొక్క చర్మం పగిలి వారి ముఖంపైకి వచ్చింది. వారిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి తీసుకరావడం జరిగింది. హుజూర్ (స) ఆ చర్మాన్ని దాని అసలు స్థానంలో కూర్చి, గుడ్డముక్కతో కట్టు కట్టారు. కాని గాయం తీవ్రముగా ఉండడం వలనహ్రజత్ మహ్‌మూద్ బిన్ మస్‌లమా రజి ప్రాణాలను కోల్పోయారు. అనగా కొన్ని రోజుల తరువాత మృతి చెందారు. హ్రజత్ మహ్‌మూద్ జి గాయపడినందున హుజూర్ (స) అతని సోదరుడైన హ్రజత్ ముహమ్మద్ బిన్ మస్‌లమా రజిను ఓదార్చుతూ మీ సోదరుడి హంతకుడు త్వరలోనే శిక్షించబడు తాడు అని అన్నారు.

ఇలా మొదటి రోజు యుద్ధంలో ముసల్మానులు చాలా ఇబ్బంధులను ఎదుర్కొన్నారు. కోటలపై నుండి వచ్చిన బాణాల వలన 50 మంది వరకు అనుచరులు గాయపడ్డారు. సాయంత్రం వేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రజీఈ ప్రాంతం వైపు బయలు దేరినారు. అనుచరులను కూడ బయలుదేరమని ఆదేశించారు. హ్రజత్ హుబ్బాబ్ రజి సలహా మేరకు ఎంచుకున్న ప్రాంతం ఇది. ఈ ప్రాంతమే ముసల్మానులకు కేంద్రీయ ప్రాంతమైనది. ముందుగా తెల్పినట్లుగా ఇది అన్నింటికంటే దృఢమైన యూద కోట. ఖైబర్‌కు చెందిన వీరుడు, ప్రముఖ యుద్ధ నేర్పు గల మర్‌హబ్ ఈ కోటను కాపాడు బాధ్యతను తీసుకున్నాడు. అతనికి సమానమైన పరాక్రమం గల వీరులు అతనికి తోడుగా ఉన్నారు. పైగా అతని ఇద్దరు సోదరులు యాసిర్ మరియు హారిస్‌లు కూడ అతనికి తోడుగా ఉన్నారు. కథనాల ద్వారా తెలియునదేమనగా, ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం 10 రోజుల వరకు నిరంతరముగా యుద్ధం చేశారు. హుజూర్ (స) హ్రజత్ ముహమ్మద్ బిన్ మస్‌లమా రజిను తోడుగా తీసుకవెళ్ళేవారు. రాత్రివేళ మాత్రం హ్రజత్ ఉస్మాన్ రజిను నియమించేవారు. సాయంత్రం వేళ హుజూర్ (స) తిరిగి తమ శిభిరానికి చేరుకునేవారు. గాయపడిన అనుచరులను కూడ అక్కడికే పిలిపించేవారు. అక్కడే వారి గాయాలకు చికిత్స చేసేవారు.

(సీరత్ హలబియా సంపుటి 3, పేజి 50-51, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)(కితాబుల్ మఘాజీ సంపుటి 2, పేజి 121, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(సీరత్ ఇన్‌సైక్లోపీడియా సంపుటి 8, పేజి 361, దారుస్సలాం) (దాయిరే మాఅరిఫ్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 8, పేజి 388,390. బజమే ఇక్బాల్ లాహెూర్) (ఫ్రాంగ్ సీరత్ పేజి 183 జవాహిర్ అకాడమి కరాచి)

ఈ యుద్ధ ప్రస్తావనలో ఒక ఘటన మర్‌హబ్ కుస్తి పోటి వలన ఆమిర్ బిన్ అకవ్వా రజి అమరుడైన విషయం గలదు. ఈ ఘటన వివరాలు ఈ విధముగా ఉన్నాయి. ఆ రోజులలోనే ఒక రోజు యూదుల నాయకుడు వీరుడు, పరాక్రమవంతుడు, తనకు పోటియే లేని మర్‌హబ్ కోట బయటికి వచ్చి ముసల్మానులను రెచ్చగొట్టసాగాడు. గర్వం, పొగరుతో తన ఖడ్గాన్ని గాలిలో ఆడించసాగాడు. అంతేగాకుండా ఈ క్రింది పంక్తులను పాడసాగాడు.

ఖద్ అలిమత్ ఖైబరు అన్ని మర్‌హబు
షాఖీ స్సిలాహి బతలున్ ముజర్రబు
ఇజల్ హురూబు అఖ్‌బలత్ తులహ్హబు

అనగా నేను మర్‌హబ్ అని ఖైబర్‌కు తెలుసు. సాయుధుడు, ధీరుడు, శూరుడు, అనుభవజ్ఞుడు. యుద్ధ మంటలను రాజేస్తూ వచ్చినవాడు.

మర్‌హబ్ యొక్క ఈ చాలెంజ్‌ను విని హ్రజత్ ఆమిర్ బిన్ అక్వా రజి సైన్యంలో నుండి బయటికి వచ్చారు. ఆపై ఈ పంక్తులను చదివారు.

ఖద్ అలిమత్ ఖైబరు అన్ని ఆమిరు

షాఖీస్సిలాహి బతలున్ ముఘామిరు.

అనగా నేను ఆమీర్‌ను అని ఖైబర్ మొత్తానికి తెలుసు. సాయుధుడు, ధీరుడు, వీరుడు, భయమెరుగని రీతిలో యుద్ధ మైదానంలో నిర్భయముగా, నిస్సంకోచముగా దూకేవాడు.

ఆ తరువాత ఇరువురు ఒకరితో మరొకరు పోటీ పడ్డారు. ఇరువురు ఖడ్గాలతో దాడులు చేసుకున్నారు. మర్‌హబ్ ఖడ్గంతో దాడి చేయగా, హజ్రత్ ఆమిర్ రజి తన ఢాలుతో దానిని అడ్డుకున్నాడు. ఆపై వెంటనే క్రిందికి వంగి, తన ఖడ్గంతో మర్‌హబ్‌పై దాడి చేశారు. కాని తన ఖడ్గం చిన్నదైనందున మర్‌హబ్‌కు తగలేదు. పైగా ఆ దాడి తిరిగి వచ్చి హజ్రత్ ఆమిర్ రజిపైనే పడింది. అనగా హజ్రత్ ఆమిర్ రజి తనఖడ్గమే తగిలింది. ఫలితముగా తీవ్రముగా గాయపడ్డారు. ఆ గాయం వలనే వారు వీరమరణం పొందారు. వీరు ఆ యుద్ధంలో రెండవ అమరులు. ఆ ఇరువురిని ఒకే సమాధిలో అనగా రజీఈ ప్రాంతంలోనే ఖననం చేశారు.

(దాయిరే మాఅరిఫ్, సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 8, పేజి 388–389, బజమే ఇక్బాల్ లాహోర్)

హజ్రత్ సలమ బిన్ అఖ్వా రజి ఇలా ఉల్లేఖించారు. మా పిన్నాన్న హజ్రత్ ఆమిర్ బిన్ అఖ్వా రజి తమ స్వహస్తాలతో వీరమరణం పొందినప్పుడు అనుచరులు ఆమిర్ తమ సత్కార్యములను వృధా చేసుకున్నాడు అని మాట్లాడుకోసాగారు. మరల హజ్రత్ సలమా ఇలా తెలిపారు. అందువలన నేను ఏడుస్తూ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నాను. ఆపై నేను ఓ దైవ ప్రవక్తా! ఆమిర్ సత్కార్యములు వృధా అయ్యాయా? అని అడిగాను . అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరు అన్నారు? అని ప్రశ్నించారు. అప్పుడు నేను ఫలాన ఫలాన అనుచరులు మాట్లాడుకుంటున్నారు అని చెప్పాను. హుజూర్ (స) ఇలా అన్నారు. కజబ మన్ ఖాలహు ఇన్నలహు ల అజ్‌రైని వ జమఅ బైయిన ఇస్‌బైహి ఇన్నహు ల జాహిదున్ ఖల్ల అరబియ్యున్ మషా బిహా మిసలహు అనగా అలా మాట్లాడినవారు అసత్యం పలికారు. వారి కొరకు రెండు ప్రతిఫలాలు గలవు. హుజూర్ (స) రెండు వ్రేళ్ళను కలిపారు. అనగా రెట్టింపు లెక్కించుటకు. మరల ఇలా తెలిపారు. వారు చాలా గొప్ప జిహాద్ పరుడు. అతని వంటి వారు ఈ అరబ్‌లోనే చాలా తక్కువ మంది కొనసాగారు. మరొక కథనములో కొనసాగారు అనే పదానికి బదులుగా జన్మించారు అని గలదు. అనగా ఆమిర్ వంటి వారు అరబ్‌లో మరొకరు జన్మించలేదు. హుజూర్ (స) ఇలా తెలిపారు. వారి కొరకు రెండు ప్రతిఫలాలు. వారికి ప్రతిఫలం దక్కలేదని మాట్లాడుకునే వారు తప్పుగా మాట్లాడుకుంటున్నారు.

(సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ ఘజ్వా ఖైబర్, 4196)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రజీఈ ప్రాంతంలోనే బస చేశారు. అక్కడి నుండి నయీమ్ కోటను జయించడానికి 10 రోజుల వరకు నిరంతరం అనుచరులు పంపించేవారు. ప్రతిరోజు ఎదురయ్యే అపజయం, అనుచరులు గాయపడడం, ఇద్దరు అనుచరులు వీరమరణం పొందడం వంటి వాటి వలన యూదుల ధైర్యం ఇంకా పెరిగింది. చివరికి ఒక రాత్రి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు.

అల్లాహ్ ఎవరి హస్తాల ద్వార విజయాన్ని అనుగ్రహించునో అతని చేతికి నేను రేపు పతాకమును ఇస్తాను. అతడు అల్లాహ్ మరియు అతని ప్రవక్తను అమితముగా ప్రేమిస్తాడు.

బుఖారికి చెందిన ఒక కథనము ఇలా గలదు. హజ్రత్ అబూ హురైరహ్ రజి ఇలా తెలిపారు. రేపటి రోజున విజయం లభిస్తుందని మేము ఆ రాత్రి చాలా సంతోషంతో గడిపాము. ఎవరి పతాకం ఇవ్వబడుతుందో అని అనుచరులు ఆలోచిస్తూ ఆలోచిస్తూ రాత్రిని గడిపారు. ఉదయం కాగానే అనుచరులందరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. ప్రతి ఒక్కరు తమకే ఆ పతాకము ఇచ్చినచో బాగుండును అని ఆశించసాగారు. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. నేను ఆ రోజు తప్ప మరేరోజు కూడ నాయకత్వంను ఇష్టపడలేదు. హజ్రత్ అబూ హురైరహ్ రజి ఇలా తెలిపారు. మాలో ఎవరికి కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల ప్రేమ విషయంలో స్థాయిని గూర్చిన ఆకాంక్ష కలుగలేదు. కాని ఈ రోజు మాత్రం ప్రతి ఒక్కరు తనకే ఆ పతాకం లభించాలని ఆశిస్తున్నారు. ఎంతగా అనగా మరల వారు ఇలా తెలిపారు. నేను నా కాలి వ్రేళ్ళపై నిలబడ్డాను. తలను పైకి ఎత్తాను. బహుశా పతాకం నాకే ఇస్తారని భావించాను. హజ్రత్ సలమా మరియు హజ్రత్ జాబిర్ రజిలు ఇలా తెలిపారు. హజ్రత్ అలీ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతినిధిగా మదీనాలో ఉన్నారు. ఆ మధ్య కాలంలో వారు అనారోగ్యంతో ఉండడం వలన హుజూర్ (స) తో పాటు రాలేకపోయారు. కాని తరువాత ఆందోళన చెంది స్వయముగా ఖైబర్‌కు చేరుకున్నారు. వారి కన్నులు తీవ్రమైన బాధలో ఉన్నాయి. వారికి సరిగ్గా కనిపించడం లేదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ కు బయలు దేరినప్పుడు నేను ఏ విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను వీడి మదీనాలో ఉండగలను అని ఆలోచించారు. కావున హజ్రత్ అలీ రజి కొన్ని రోజుల తరువాత ఖైబర్‌కు బయలు దేరినారు. మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. హజ్రత్ బురైదహ్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉదయం మేల్కొన్న తరువాత ఫజర్ నమాజ్ చదివించారు. ఆ తరువాత పతాకమును తెప్పించారు. ఆపై నిలబడి, అనుచరులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆ తరువాత అలీ ఎక్కడ ఉన్నాడు? అని అడిగారు. అనుచరులు అలీ కన్నుల బాధతో ఉన్నాడు అని సమాధానం ఇచ్చారు. అలీని పిలిపించండి అని హుజూర్ (స) ఆదేశించారు. హజ్రత్ సలమా రజి ఇలా తెలిపారు. నేను హజ్రత్ అలీని తీసుకవచ్చాను. నీకు ఏమైంది? అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అలీ రజిను అడిగారు. అందుకు హజ్రత్ అలీ రజి నా కన్నులు వేడి చేశాయి. కావున నాకు సమీపంలో ఉన్న వస్తువు కూడ సరిగ్గా కనిపించడం లేదు, బాధగా ఉన్నది అని సమాధానం ఇచ్చారు. హుజూర్(స) ఇలా అన్నారు. నా వద్దకు రమ్ము. హజ్రత్ అలీ రజి మరల ఇలా తెలిపారు. హుజూర్ (స) నా తలను తమ ఒడిలోకి తీసుకోని, తమ వ్రేలుతో నోటి ఉమ్మును తీసుకున్నారు. ఆపై దానిని నా కన్నులపై వ్రాసారు. హజ్రత్ అలీ రజికు ఎన్నడు ఎలాంటి ఇబ్బంది లేని విధముగా కన్నులు చాలా బాగా కనిపించ సాగాయి. అంతేగాదు. మృతి చెందు వరకు కూడ ఎలాంటి కంటి ఇబ్బంది కలుగలేదు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజి కొరకు దుఆ చేశారు, ఆపై వారికి పతాకంను అందించారు.

(సుబులుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పేజి 124–125, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(దాయిరే మాఅరిఫ్ సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 8, పేజి 390, బజమే ఇక్బాల్ లాహోర్)(బుఖారి కితాబుల్ ముఘాజి హదీస్ 4209)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి యల్లాహు తాలా ఈ ఘటనను గూర్చి ఇలా తెలిపారు.

ఖైబర్ రోజున హజ్రత్ అలీ రజికు అవకాశం లభించింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఎవరైతే అల్లాహ్‌ను అమితముగా ప్రేమిస్తారో, ఎవరినైతే అల్లాహ్ ప్రేమిస్తాడో అతనికి ఈ రోజు నేను అవకాశంను కల్పిస్తాను. ఎవరికైతే అల్లాహ్ తాలా ప్రాధాన్యత నిచ్చునో అతనికి నా ఖడ్గమును అప్పగించుతాను. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. నేను కూడ ఆ సమావేశంలో ఉన్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను చూడాలి, నాకే ఆ ఖడ్గాన్ని ఇవ్వాలనే ఉద్దేశంతో నేను నా తలను పైకి ఎత్తేవాడిని. కాని హుజూర్ (స) నన్ను చూసేవారు, మౌనంగా ఉండేవారు. నేను మరల తల పైకి ఎత్తేవాడిని. హుజూర్ (స) మరల నన్ను చూసేవారు. మౌనంగా ఉండేవారు. చివరికి అలీ రజి వచ్చారు. వారి కన్నులు వేడితో బాధిస్తున్నాయి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఓ అలీ! ముందుకు రమ్ము. వారు హుజూర్ (స) సమీపంనకు చేరుకున్నారు. హుజూర్ (స) తమ ఉమ్మును తీసి వారి కన్నులకు రుద్దారు. ఆపై అల్లాహ్ తాలా నీ కన్నులను స్వస్థత పర్చును గాకా! అని దుఆ చేశారు. అల్లాహ్ తాలా నీకు అప్పగించిన ఈ ఖడ్గాన్ని తీసుకోని అని అన్నారు.

(ఖుత్బాతే మహ్‌మూద్, సంపుటి 19, పేజి 614)

మరొక సందర్భములో హజ్రత్ ముస్లేహ్‌మౌవూద్ రజి ఇలా వ్రాసారు:

ఒకరోజు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపాడు. ఈ నగరం యొక్క విజయం హజ్రత్ అలీ రజి చేతుల ద్వారా నిర్ణయించబడింది. హుజూర్ (స) ఉదయం వేళ ఇలా ప్రకటించారు. ఈ రోజు నేను ఇస్లాం యొక్క నలుపు రంగు పతాకమును అల్లాహ్ మరియు అతని ప్రవక్త మరియు ముసల్మానులు అభిమానించు నట్టి వ్యక్తికి అప్పగించుతాను. అల్లాహ్ తాలా ఈ కోటయొక్క విజయం అతని చేతులపై నిర్ణయించాడు. ఆ తరువాత మరుసటి రోజు ఉదయం హుజూర్ (స) హజ్రత్ అలీ రజిను పిలిచారు. వారికి పతాకమును అప్పగించారు.

వారు అనుచరులు సైన్యాన్ని తీసుకొని వెళ్ళి అట్టి కోటపై దాడి చేశారు. యూదులు కోట ద్వారాలు మూసివేసి తల దాచుకున్నప్పటికి అల్లాహ్ తాలా ఆ రోజు హజ్రత్ అలీ రజికు మరియు అనుచరులకు ఎంతో శక్తిని అనుగ్రహించాడు. ఫలితముగా సాయంత్రం కంటే ముందే ఆ కోటను జయించడం జరిగింది.

(దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పేజి 325–326)

హజ్రత్ అలీ రజి పరుగెత్తుకుంటూ పతాకమును ఆ కోట క్రిందికి తీసుకవెళ్ళారు. ఆపై ఆ పతాకమును రాళ్ళ మధ్యలో నాటినారు.

(సీరత్ ఇబ్నే హష్షామ్, పేజి 697, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

శత్రువుల సంహారమును గూర్చిన ప్రస్తావన కూడ లభిస్తుంది. హజ్రత్ జాబిర్ రజి ఇలా తెలిపారు. ఖైబర్ కోటలలో నుండి అందరి కంటే ముందుగా మర్‌హబ్ సోదరుడైన హారిస్ కుస్తి పోటి కోసం బయటికి వచ్చాడు. హజ్రత్ అలీ రజి అతనిని హతమార్చగా, హారిస్ మిత్రుడు వెంటనే కోటలోకి పారిపోయాడు.

ఆ తరువాత యూద సైన్యాధ్యక్షుడు ఆమిర్ కూడ ఒంటరి పోరుకు బయటికి వచ్చాడు. అతడు శారీరక పరంగా చాలా విస్తారముగా ఉన్నాడు. హజ్రత్ అలీ రజి అతనితో పోరాడుటకు ముందుకు వచ్చారు. అతనిపై అనేక సార్లు దాడి చేసిన కూడ ఏ దాడి కూడ అతనికి తగలేదు. అప్పుడు హజ్రత్ అలీ రజి అతని తోడపై దాడి చేశారు. అందుకు అతడు కూర్చుండిపోయాడు. అలీ రజి అతనిని హతమార్చి అతని ఆయుధాలను స్వాధీన పర్చుకున్నారు.

(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పేజి 125, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూత్)

మరో యూద నాయకుడు ఉసైర్ హత్య ఘటన గూర్చిన ప్రస్తావన.

మరొక యూద నాయకుడు ఉసైర్ ఒంటరి పోరును కోరుకుంటూ బయటికి రాగా ముహమ్మద్ బిన్ మస్‌లమహ్ రజి వారిని ఎదురించుటకు ముందుకు వచ్చారు. అతనిని హతమార్చినారు.

మర్‌హబ్ సోదరుడు యాసిర్ హత్యకు చెందిన ప్రస్తావన

ఇబ్నే ఇస్‌హాఖ్ ఇలా వ్రాసారు. మరల మర్‌హబ్ సోదరుడు యాసిర్ పోరాడుటకు వచ్చాడు. అతడు అవమానకరమైన పద్యాలను పాడసాగాడు. ముహమ్మద్ బిన్ ఉమర్ ఇలా వ్రాసాడు. ఇతడు పై వారి కంటే చాలా బలశాలి. అతని వద్ద యుద్ధ ఆయుధాలు కూడ ఉన్నాయి. వాటి ద్వారా అతడు ప్రజలను నలిపివేసేవాడు. అతనిని ఎదురించుటకు హజ్రత్ అలీ రజి ముందుకు వచ్చారు. హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి అలీ రజితో మీరు నా మధ్యలో, అతని మధ్యలోకి రాకండి అని అన్నారు. నేనే అతడితో పోరాడుతాను అని అన్నాడు. అందువలన హజ్రత్ అలీ రజి వెనుకకు వెళ్ళారు. హజ్రత్ జుబైర్ రజి ఆ అవిశ్వాసుడితో పోటి పడుటకు వెళ్ళుచుండగా వారి తల్లిగారైన హజ్రత్ సఫియా రజి గారు ఇలా అన్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ! అతడు నా కుమారుడిని చంపివేస్తాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. లేదు లేదు. మీ కుమారుడే అతనిని చంపివేస్తాడు. హజ్రత్ జుబైర్ రజి అతనివైపు వెళ్ళారు. కొన్ని పంక్తులను పాడారు. ఆ తరువాత ఇరువురు పోరాడినారు. హజ్రత్ జుబైర్ రజి అతనిని హతమార్చినారు.

(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పేజి 125-126, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్) (సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్ పేజి 696, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

ఆ తరువాత కోటలో నుండి ఖైబర్ ప్రజలందరిలో చాలా పేరు గాంచిన యుద్ధ వీరుడు, ధైర్యవంతుడు మర్‌హబ్ తన ఆయుధాలతో బయటికి వచ్చాడు. ఆపై ఈ పద్యాలను చదివాడు. ఇంతకు ముందు కూడ అతడు ఈ పంక్తులను చదివాడు.

ఖద్ అలిమత్ ఖైబర్ అన్ని మర్‌హబు.

షాఖీ స్సిలాహి బతలున్ ముజర్రబు.

ఇజల్ హురూబు అఖ్‌బలత్ తులహ్హబ్.

అనగా నేను మర్‌హబ్ అని ఖైబర్ మొత్తానికి తెలుసు. సాయుధుడును, వీరుడును.

అందుకు హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజి బయటికి వచ్చారు. వారు ఆ సమయంలో ఎరుపు రంగు గల ఒక చొక్కాను ధరించి ఉన్నారు. వారు ఖడ్గాన్ని చేత పట్టుకొని ఈ పంక్తులు చదివారు.

అనల్లజి సమ్మత్ని ఉమ్మిహైదరహ్

కలైసి ఘుబాతిన్ కరీహిల్ మన్‌జరహ్

ఊఫీహిము బిస్సాఇ కైల స్సన్‌దరహ్

అనగా నా తల్లి నా పేరు హైదర్ అని నామకరణం చేసింది. అడివిలో ఉండే సింహ వలే దృఢమైన రూపు రేఖలు కల్గినవాడిని. నేను ఒక సఅకు బదులుగా సందరను చెల్లిస్తాను.

ఇది ఒక సామెత. దీని అర్థమేమనగా, కిలోకు బదులుగా రెండు కిలోలు. లేదా ఇటుకకు బదులుగా రాయి. సందర యొక్క అర్థంను చూసినచో మిక్‌యాల వసీహ్ అని గలదు. అనగా చాలా ఎక్కువ కొలత గల అని అర్థం. సఅ అనగా రెండు కిలోలన్నర అని అర్థం. మరల వారు ఇలా తెలిపారు. హజ్రత్ అలీ రజి మర్‌హబ్‌పై దాడి చేయగా అతడు హతమైనాడు. అలా వారి చేతుల మీదుగా విజయం లభించింది.

(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పేజి 126-127, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూత్)(సహీ ముస్లిం అనువాదం కితాబుల్ జిహాద్ వస్సీర్ బాబ్ ఘజ్వా జీ ఖర్ద్ మొ॥. సంపుటి 9, పేజి 240, అనుబంధం. నూర్ ఫౌండెషన్)(లుఘతుల్ హదీస్ సంపుటి 4, పేజి 487, వసఖ్ సంపుటి 2, పేజి 648, సాఅఅ నాషిర్ నుఅమాని కుతుబ్ ఖాన లాహొర్ 2005)

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అలీ రజి మర్‌హబ్ మధ్యలో యుద్ధం జరిగింది. హజ్రత్ అలీ రజి ముందుకు వచ్చి మర్‌హబ్‌పై ఒక బలమైన దాడి చేశారు. అప్పుడు ఖడ్గం అతని తల కవచాన్ని మరియు తలను చీల్చుకుంటూ అతని దంతాల వరకు చేరుకున్నది. ఆ తరువాత ప్రజలు హజ్రత్ అలీ రజితో కలిసి పోరాడినారు. చివరికి కోటను జయించారు.

(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పేజి 126-127, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూత్)

కొందరు జీవిత రచయితలు ఇలా తెలిపారు. ముహమ్మద్ బిన్ మస్‌లమా రజి మర్‌హబ్‌ను హతమార్చినారు. కావున హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజి ఇలా ఉల్లేఖించారు. మర్‌హబ్ తన ఆయుధాలను ధరించి, పోటికి రెచ్చగొడుతూ, కించపరుచే విధమైన పద్యాలను పాడుతూ కోటలో నుండి బయటికి వస్తుండగా, ఇతనిని ఎవరు ఎదుర్కొంటారు ? అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగారు. హజ్రత్ ముహమ్మద్ బిన్ మస్‌లమా రజి ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నేను అతనిని ఎదుర్కొంటాను. అల్లాహ్ ప్రమాణం! నిన్న ఇతడు నా సోదరుడిని హతమార్చినాడు అని విన్నవించుకున్నారు. అందుకు హుజూర్ (స) మంచిది!. అతడిని ఎదుర్కొనుటకు నిలబడుము. ఆపై ఓ అల్లాహ్ ఇతనికి సహాయం చేయుము అని దుఆ చేశారు. కథనములో ఇలా గలదు. ఇరువురు తలపడుటకు సమీపంనకు చేరుకున్నప్పుడు ఇరువురి మధ్యలో ఒక పురాతన వృక్షం అడ్డుగా నిలిచింది. ఇరువురు ఒకరి దాడి నుండి మరొకరు తప్పించుకొనుటకు ఆ వృక్షం చాటుకు వెళ్ళసాగారు. ఇరువురిలో ఏ ఒక్కరు ఆ చెట్టు చాటున దాక్కునప్పుడు మరొకరు ఆ చెట్టును అటు వైపు నుండి ఎంతో కొంత నరికేవారు. చివరికి ఇరువురు ఎదురెదురు పడ్డారు. మర్‌హబ్ హజ్రత్ ముహమ్మద్ బిన్ మస్‌లమారజిపై ఖడ్గంతో దాడి చేశాడు. అందుకు వారు ఢాలుతో తమను తాము కాపాడుకున్నారు. మర్‌హబ్ ఖడ్గం ఢాలులో ఇరుకపోయింది. ఢాలు పగిలిపోయింది. ముహమ్మద్ బిన్ మస్‌లమా రజి అతనిపై ఖడ్గంతో దాడి చేసి అతడిని హతమార్చినారు. మరొక కథనములో ముహమ్మద్ బిన్ మస్‌లమా రజి మర్‌హబ్‌పై దాడి చేయగా, అతని కాలు తెగి క్రింద పడిపోయాడని, ఆ తరువాత హజ్రత్ అలీ రజి అతని ప్రక్కనుండి వెళ్ళుతూ అతనిని పూర్తిగా హతమార్చినారని గలదు.

బుఖారి విశ్లేషకులు హాఫిజ్ ఇబ్నే హజర్ ఇలా పేర్కొన్నారు. ఇబ్నే ఇస్‌హాఖ్, మూసా బిన్ ఉఖ్బా, వాఖ్దీ, మరియు ఇతర అనేక మంది జీవిత రచయితలు మర్‌హబ్‌ను ముహమ్మద్ బిన్ మస్‌లమాయే హతమార్చినట్లు పేర్కొన్నారు. ముహమ్మద్ బిన్ మస్‌లమా రజి మర్‌హబ్ సోదరుడైన హారిస్‌ను హతమార్చినాడు. కాని కొందరు కథకులు పొరపాటు పడ్డారు. అందువలన వారు హారిస్‌కు బదులుగా మర్‌హబ్ పేరును వ్రాసారు. ఒకవేళ ఘటన అలా కానిచో హజ్రత్ అలీ రజియే మర్‌హబ్‌ను హతమార్చినారు అని సహి ముస్లింలో పేర్కొన్న కథనమే ఇతరుల కథనముపై ప్రాధాన్యతను కల్గి ఉంటుంది. సహి ముస్లింలో హజ్రత్ సలమా బిన్ అక్వా రజి ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ అలీ రజి మర్‌హబ్‌ను హతమార్చినారు. సహి ముస్లింకు చెందిన కథనము రెండు విధాలుగా ప్రాధాన్యతను కల్గి ఉంటుంది. ఒకటి కథకుల పరంపరను చూసినచో పరంపర సరిగా ఉన్నది. రెండవది హజ్రత్ జాబిర్ రజి తెల్పిన కథనము అనగా ముహమ్మద్ బిన్ మస్‌లమా రజి హతమార్చినారు. నిజానికి ఖైబర్ యుద్ధంలో హజ్రత్ జాబిర్ రజి పాల్గొనలేదు.

ఇక్కడ ప్రస్తావించదలచిన మరొక విషయమేమనగా, మర్‌హబ్ అతని మిత్రులైన ఇతర యూదుల ఒంటరి పోరాటాలు మరియు మరణాల ఘటనలను చూసినచో జీవిత రచయితల, చారిత్రక గ్రంథాలలో ఉన్న భేదం ఏమిటనగా ఈ ఘటనలు ఏ కోట వద్ద చోటు చేసుకున్నాయో తెలుపలేదు. బుఖారి, ముస్లిం, సిహా సిత్తా వంటి ఏ గ్రంథాలలో కూడ కోటల పేర్లు పొందుపర్చబడలేదు. అదే విధముగా కొందరు జీవిత రచయితలు మాత్రం ఈ ఘటనలను పేర్కొన్నారు. కాని వారు కూడ ఏ కోట వద్ద ఈ ఘటనలు చోటుచేసుకున్నాయో ఖచ్చితముగా పేర్కొనలేదు. సీరత్ ఇబ్నే హష్షామ్, అత్తబ్ఖాతు, ఇబ్నే సఅద్, షరఅ జర్ఖాని వంటి గ్రంథాలలో ఖమూస్ కోట వద్ద ఈ ఘటనలు జరిగాయని పేర్కొనడం జరిగింది. మరి కొన్ని గ్రంథాలలో

ఈ ఘటనలు నయీమ్ కోట వద్ద జరిగినట్లు పేర్కొన్నారు. మొత్తానికి 9 రోజుల పాటు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులతో కలిసి ఈ కోటపై దాడి చేస్తూనే ఉన్నారు. చివరికి 10వ రోజున అల్లాహ్ తాలా ముసల్మానులకు ఈ కోటపై విజయాన్ని అనుగ్రహించాడు.

(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పేజి 120, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(ఫుత్హూ ఖైబర్, బషమీల్, పేజి 115-116, నఫీస్ అకాడమీ కరాచి)(ఇమ్తిఅల్ అస్మా సంపుటి 1, పేజి 311, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(ఫతహుల్ బారి, సంపుటి 7, పేజి 608, ఖదీమి కుతుబ్ ఖానా, ఆరామ్ బాగ్)

ముసల్మానులు నయీమ్ కోటను జయించిన విషయంలో ఏ చరిత్ర కారుడు కూడ అత్యంత దృఢమైన నయీమ్ కోటను జయించినప్పుడు ముసల్మానులు ఎంత సంపదను, ఎన్ని ఆయుధాలను స్వాధీన పర్చుకున్నారు అనే విషయాన్ని ప్రస్తావించలేదు. బహుశా ముసల్మానులకు అలాంటి ఏ విలువైన సామాగ్రి లభించక పోవచ్చును. ఎందుకనగా యూదులు ఈ క్లిష్ట పరిస్థితిని అంచనా వేసి మహిళలను, పిల్లలను ఇతర కోటలకు పంపించారు. అదే విధముగా యూదులు ఓటమిని చవి చూస్తున్నప్పుడు, నయీమ్ కోటపై ముసల్మానుల చేస్తున్న దాడులను నిలువరించ లేక పోయినప్పుడు కూడ యూదులు సమయాన్ని చూసుకోని సఅబ్ బిన్ మాఆజ్ కోటలోకి పారిపోయారు. అందువలనే నయీమ్ కోటలో పోరాడిన ఏ ఒక్క యూదుడు కూడ ముసల్మానుల చేతిలో బంధి కాలేదు.

(ఫతహ్ ఖైబర్, బషమీల్ పేజి 129-131, ప్రచురణ నఫీస్ అకాడమీ)

ఈ యుద్ధానికి చెందిన మరిన్ని విషయాలు ఉన్నాయి. ఇన్శా అల్లాహ్ తరువాత ఇతర కోటల సంఘటనలతో ప్రస్తావించుతాను.

ఏ విధముగానైతే నేను ప్రపంచం పరిస్థితుల గురించి, ముసల్మానుల పరిస్థితుల గురించి తెల్పుచూ దుఆలు చేయమని సూచిస్తుంటానో, అదే విధముగా ఫలస్తీనీయుల కోసం ప్రత్యేకించి మరియు ముసల్మానుల కోసం సాధారణముగా దుఆలు చేయండి. చూడడానికి వారి పరిస్థితులు బాగున్నాయి అనిపిస్తుంది. కాల్పుల విరమణ జరిగింది, ఇక పరిస్థితులు మెరుగు పడుతాయని బావిస్తున్నారు. కాని పరిస్థితులు ఇంకా సంక్లిష్టముగా మారిపోతున్నాయి. అమెరికా యొక్క నూతన అధ్యక్షుడి పాలసీల వలన, స్కీంల వలన క్రొత్త రకమైన దౌర్జన్యం పెరిగిపోతుంది. గతంలో అమెరికా ప్రజలు మా దేశానికి చాలా ప్రమాధం పోంచి ఉన్నది, మేము ఇతర దేశాలలో జోక్యం చేసుకోము అని మాట్లాడేవారు. కాని ఇప్పుడు ప్రపంచ దేశాలన్నింటికి ప్రమాధంగా మారిపోయింది. అల్లాహ్ తాలా ఫలస్తీనీయులను కరుణించు గాకా!. ప్రపంచాన్ని కాపాడుగాకా!. వినాశనం నుండి వీరందరు కాపాడ బడుదురు గాకా!.

అరబ్ దేశాలు ఇప్పుడైన తమ కన్నులను తెరిచినచో బాగుంటుంది. ఐక్యతను చాటిచెప్పుటకు ప్రయత్నించాలి. అది తప్ప మరొక మార్గం లేదు. అలా కానిచో కేవలం ఫలస్తీనాయే కాదు, మొత్తం అరబ్ దేశాలన్ని కూడ చాలా కష్టాలను ఎదుర్కో వలసి ఉంటుంది. ప్రస్తుతం ఇప్పుడు కొంత మంది ముస్లిమేతరులు కూడ వారి పక్షంలో, ఫలస్తీనీయుల పక్షంలో, దౌర్జన్యానికి వ్యతిరేకముగా నినాదాలు చేస్తున్నారు. కాని అగ్రరాజ్యాలు ప్రస్తుతం తమ ఆధిపత్య దోరణి వలన పూర్తిగా స్పృహ తప్పి వ్యవహరిస్తున్నాయి. ఆ రాజ్యాలు ఎవరి వ్యతిరేకతలను పట్టించుకోవడం లేదు. కావున ముసల్మానులు చాలా శ్రద్ధను కేటాయించ వలసి ఉన్నది. మనం వారి కోసం తప్పకుండా దుఆలు చేస్తూ ఉండాలి. మన వద్ద ఇంతకు మించిన మరొక ఆయుధం లేదు.

అదే విధముగా పాకిస్తాన్‌లో ఉన్నటు వంటి అహ్మదీయుల కొరకు కూడ దుఆలు చేయండి. అక్కడి పరిస్థితులు కూడ కొన్ని సందర్భాలలో, కొన్ని రోజులలో వ్యతిరేకతలు తీవ్ర స్థాయికి చేరుకుంటూ ఉంటాయి.

బంగ్లాదేశానికి చెందిన అహ్మదీయుల కోసం కూడ దుఆలు చేయగలరు. ఆ దేశంలో కూడ అల్లాహ్ తాలా అన్ని రకాల వ్యతిరేకతల నుండి, దాడుల నుండి అహ్మదీయులను కాపాడుగాకా!. మిగిలిన ప్రాంతాలలోని పీడిత అహ్మదీయుల కోసం దుఆలు చేయండి. పీడిత ప్రజానికం కోసం దుఆలు చేయండి. అల్లాహ్ తాలా అందరిని తన రక్షణలో కాపాడుగాకా!. ప్రపంచీకులకు బుద్ధిని ప్రసాదించుగాకా!. శాంతి స్థాపన కోసం అందరు కృషి చేయుదురు గాకా!. అల్లాహ్ తాలా మనకు దుఆలు చేయు భాగ్యాన్ని కల్పించుగాకా!. ఆమీన్.

(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ ఫిబ్రవరి 28, 2025. పేజి 2-7)

(12వ పేజీ తరువాత)

వ్యతిరేకత ఉన్నా కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను తమ పూర్వీకులను సమాధి చేసిన స్థలంలోనే సమాధి చేయాలని కోరిన ఒక వ్యక్తి, తరువాత కాలంలో స్వయముగా వసియ్యత్ చేసి వారు కూడ బెహస్తి మఖ్బరలో సమాధి చేయబడినారు.

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఢిల్లి పర్యటనను గూర్చి వివరిస్తూ హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర) ఒక చోట ఇట్లు తెల్పిరి: దేవునిపై విశ్వాసం ఉన్న ఏ వ్యక్తి కూడ ఏనాడు దైవ కార్యమును గూర్చి నిష్ప్రయోజన మవునని ఆలోచించడు. అల్లాహ్ తాలా వారి ప్రయత్నాలకు ఎంతో అరుదైన ప్రతిఫలంను ఇస్తాడనే ఒక గట్టి నమ్మకం ఉంటుంది. వారు ఇట్లు తెల్పిరి: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఢిల్లిని పర్యటించినప్పుడు నేను బాల్యములో ఉన్నాను. ఢిల్లిలో వారు (అ) జమాఅత్ సభ్యులను ఉద్దేశించుచూ ప్రసంగించు చుండిరి. వారు (అ) ఢిల్లిలో గల దైవజనుల సమాదుల వద్దకు చేరుకొని చాలా సమయం వరకు దుఆ చేసిరి. ఈ కాలంలో ప్రజల సంస్కరణ కోసం అవతరింపజేసిన అవతారున్ని ఆ దైవజనుల సంతానం గుర్తించుటలో నిర్లక్ష్యం చూపకూడదని భావించి వారి ఆత్మలు ఉత్తేజభరితమై వారి సంతానంలో ప్రోత్సాహాన్ని నింపాలని నేను దుఆ చేసానని, అంతే గాకుండా అల్లాహ్ తాలా తప్పక ఒక రోజు వీరి సంతానం యొక్క హృదయములను తెరుచును. వారు తప్పక సత్యాన్ని స్వీకరించెదరని కూడ వారు (అ) తెల్పిరి. ఆ సమయంలో నేను బాల్యంలో ఉన్నా కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వాక్కులు నా హృదయంపై ఎంతో ప్రభావాన్ని చూపాయి. కావున ఇక్కడి జమాఅత్ సభ్యులు తమ ప్రయత్నాల ప్రతిఫలములను చూడదలచినచో వారు అల్లాహ్ తాలాపై పూర్తి నమ్మకాన్ని పెంచుకోవాలి. నిశ్చయముగా ఒక రోజు అల్లాహ్ తాలా స్థాపించాలనుకున్న దానిని తప్పక స్థాపించి చూపును. వారు (అ) ఢిల్లి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న సమయంలో ఈ విషయంను తెల్పిరి.

(అన్వారుల్ ఉలూమ్ సంపుటి 12, పుట 83-84)

కావున నేడు కూడ ఢిల్లి జమాఅత్ సభ్యులు వివేకంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సందేశమును అందించుటకు ప్రణాళికలు రూపొందించు కోవాలి. దేవుని దయ వలన పుస్తక ప్రదర్శనశాలల ద్వార సందేశం చేరవేయు అంశంలో చాలా వరకు ముందున్నారు. కాని ఇతర ముస్లింల నుండి వ్యతిరేకత కూడ వచ్చును. కావున వారికి కూడ తప్పని సరిగా ఈ సందేశాన్ని అందజేయాలి. వీటన్నింటికన్న ముఖ్యమైనది దుఆ, కావున దుఆ వైపు అందరు చాలా శ్రద్ధ చూపాలి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సత్య స్వప్నంలో ఇట్లు చూసిరి. ఒక కాలువ చాలా పొడువుగా త్రవ్వబడి యున్నది. దానిపై గొర్రెలు పడుకోబెట్టబడినవి. ప్రతి గొర్రె తల వద్ద ఒక్కొక్క కసాయి కత్తి పట్టుకొని ఆకాశం వైపు చూస్తూ ఒక ఆదేశం కొరకు నిరీక్షించుచుండెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అప్పుడు నేను నడుస్తూ వారి సమీపంనకు వెళ్లి "**ఖుల్ మా యా బావుబికుం రబ్బి లౌలా దుఆవుకుం**" ( అల్ ఫుర్ఖాన్ 78) అని చదివాను. వారు వెంటనే కత్తితో గొర్రెల గొంతులు కోసిరి. ఆ గొర్రెలు విలవిల్లాడు చుండగా ఆ కసాయిలు ఇట్లనిరి. మీ స్థాయి ఎంత?. మలినం తినే గొర్రెలే కదా!. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఇట్లు తెల్పిరి. ఆ రోజులలో 70 వేల మంది ప్లేగు వ్యాధితో మరణించిరి. ఎవరైన శ్రద్ధ వహించనిచో అల్లాహ్ తాలా అతనిని లెక్క చేయడు. దైవ కార్యములు ఆగవు. అవి జరిగి తీరును. హజ్రత్ మసీహ్ నాసిరి అనంతరం మూడు వందల సంవత్సరముల తరువాత క్రైస్తవ ధర్మము ప్రగతి చెందెను. కాని మన పరిస్థితులను చూసినచో హజ్రత్ మసీహ్ నాసిరి కన్న చాలా ముందే అహ్మదియ్యత్ ప్రగతి చెందునని తెలుస్తున్నది. ఇన్శా అల్లాహ్. పాకిస్తాను మౌల్వీలు లేదా ఏ ధార్మిక నాయకుడు లేదా ప్రాపంచిక శక్తులకు అల్లాహ్ తాలా వద్ద ఎలాంటి స్థాయి లేదు. వారు గొర్రెలను పోలి యున్నారు.

వీరు ఎన్నడు అహ్మదియ్యత్ ప్రగతిని అడ్డుకోలేరు. కాని ఇందుకు మన ముఖల్లిఫ్‌లు, మౌల్వీలు ప్రచారం చేసి అహ్మదియ్యత్‌ను వ్యాపింపజేయాలని మనము వారిపైన మాత్రమే ఆధారపడి యుండలేము. మనము ఈ ప్రగతిలో భాగం కాదల్చినచో దుఆల వైపు శ్రద్ధ వహించవలెను, తమ ఆధ్యాత్మికతను పెంచుకోవలెను, దైవంతో అనుబంధమును పెంచుకోవలెను. ఈ విషయాలే అహ్మదియ్యత్ ఎదుర్కొంటున్న వ్యతిరేకతను ముగించును. అహ్మదియ్యా జమాఅత్ ప్రగతిలో కూడ మనలను భాగస్వాములుగా చేయును. అల్లాహ్ తాలా మనకు ఈ స్థాయి ప్రసాదించు గాకా! (ఆమీన్).

## హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్య నిదర్శనము కోసం అల్లాహ్ తాలా యొక్క అనేక సంకేతములు.

ఎవరి కనులపై ముసుగు పడియున్నదో, మేము నమ్మమని నిర్ణయించుకున్న వారికి అల్లాహ్ తాలా సహాయములు, సంకేతములు కనిపించవు. ప్రవక్తలను నిరాకరించు వారి పద్ధతి ఆది నుండి కొనసాగుచున్నదేమనగా సంకేతములను చూచి కూడ మాకు సంకేతములు చూపమని అందురు. వారు హద్దులు దాటిపోయినందున అల్లాహ్ తాలా వారి హృదయములను మూసివేయును. కనుక వారు సత్యమును పొందలేరు. కొన్ని సార్లు ప్రవక్తకు సహకారము అందించుచు అల్లాహ్ తాఆల వారిని గుణపాఠ సంకేతముగ చేయును. హ్రజత్ మసీహ్ మౌవుద్ అలైహిస్సలాతు వస్సలాం వ్యతిరేకులు కూడ ఇలానే యుండిరి. చూచిన కూడ తమ మొండి తనము వలన వారికి ఎలాంటి సంకేతము కనిపించేది కాదు. ఇలాంటి అవిశ్వాసులు, మరికొొందరు గుణపాఠ సంకేతముగా నిలుచుదురు.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ సత్య నిదర్శనము కోసం అల్లాహ్ తాలా యొక్క అనేక సంకేతములను వారి (అ) హక్కులో పూర్తి గావించబడినవి చూపిరి. ఆ తరువాత తమ హక్కులో పూర్తి గావించబడిన హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి భవిష్యవాణులను కూడ చూపిరి. కాని ఈ ధార్మిక గుత్తాధిపతులు స్వీకరించకపోవడమే గాకా, సమాజంను కూడ మార్గ భ్రష్టులను చేసిరి.. నేటికి కూడ ఈ మార్గమునే వారు అవలంభించుచున్నారు. ఈ సంకేతములను ప్రస్తావిస్తూ హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్ సత్యమును నిరూపించుటకు అనేక సందర్భాలలో అనేక నిదర్శనాలను చూపినారు. వారు (అ) చూపిన నిదర్శనాలను హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ కాలపు నిదర్శనములుగా పేర్కొన్నట్లు ఆధారాలు కూడ చూపిరి. వాటిలో కొన్ని నిదర్శనాలను గూర్చి వారు(అ) విపులికరించిరి. వాటిలో ఒకటి ఉదా॥ చంద్ర, సూర్య గ్రహణ సంకేతము. ఈ సంకేతము పూర్తి కానంత వరకు మౌల్వీలు రోధించుచు ఈ హదీసును చదివేవారు. కాని ఈ సంకేతము ఒక్క సారి కాక రెండు సార్లు ఒక సారి ఈ భారత దేశములో, రెండవ సారి అమెరికాలో పూర్తి అయినపుడు ఈ సంకేతమును కోరిన వారే నిరాకరించిరి. ఈ సంకేతమును నిరాకరించలేదు ఎందుకనగా ఈ సంకేతము బహిర్గతమైనది. కాని వారు తమ మొండి వైకరిని మాత్రం వీడలేదు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన మిత్రుడు ఒకరు చెప్పిన విషయాన్ని తెల్పుచూ ఇట్లనిరి. ఈ సంకేతము పూర్తి అయినప్పుడు గులాం ముర్తజా పేరు గల ఒక మౌల్వీ చంద్ర సూర్య గ్రహణ సందర్భమున తన తొడలపై చేతులు కొట్టుచు ఎంతో బాధ, దు:ఖము బహిర్గతము చేయుచు ఇప్పుడు ప్రపంచము మర్గ భ్రష్టమైనదని కలత చెందెను. హ్రజత్ మసీహ్ మౌవుద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ తాలాను మించి అతడు ప్రపంచము పట్ల ఎక్కువ శ్రేయోభిలాషియా? గమనించుము. ఇదే విధముగా హ్రజత్ మసీహ్ మౌవుద్ అలైహిస్సలాం సహాయములో మహమ్మారి సంకేతము కూడ యుండెను. కాలువలు తీయబడు సంకేతము కూడ యుండెను. పవిత్ర ఖుర్ఆన్ లో గల ఈ భవిష్యవాణులు అనగా నూతన జనావాసముల సంకేతము కూడ యుండెను. పర్వతములను పగులగొట్టు సంకేతము కూడ యుండెను. పుస్తకములు, వార్తల ప్రచురణ సంకేతములు కూడ యుండేను. క్రొత్త క్రొత్త వాహనముల సంకేతములు యున్నవి. వారు (అ) ప్రస్తావించిన అనేక సంకేతములు గలవు. వాటిని గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో గలదు. ఆఁ హ్రజత్ సల్లల్లాహు అలైహి వస్సలాం కూడ తెలిపిరి.

(సేకరణ: మల్ఫూజాత్ సంపుటి9, పుట 157-158)

హ్రజత్ ముస్లిహ్ మౌవుద్ (ర.అ) ఇట్లనిరి. ప్రజలు అల్లాహ్ తాలా సంకేతములు, సహాయములను చూచే బదులు హ్రజత్ మసీహ్ మౌవుద్ అలైహిస్సలాతు వస్సలాం పై చిన్నచిన్న హాస్యస్పద విమర్శలు చేస్తారు. వాస్తవానికి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనేక నిదర్శనాలను చూపిరి. కాని కొందరు వారిని కలువాడానికి వచ్చి, వారి తలపాగ వంకర యున్నది, వీరేలా వాగ్దత్తా మసీహ్ కాగలరని అనేవారు. వారు మహిమ తరువాత మహిమ చూపించిరి. అయినను వీరు ఖాఫ్ సరిగా చదవలేరు వీరెలా వాగ్దత్త మసీహ్ కాగలరని కొందరు అనేవారు. సంకేతము తరువాత సంకేతము చూపినను, వీరు భార్య కొరకు ఆభరణమును చేయించినారు, వీరు బాదామ్ రొఘన్ వాడుతారు. వీరినెలా మేము నమ్మగలము అనేవారు. అందుకే ఇలాంటి వారిని గూర్చి హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ (ర) దేవుని సంకేతములను చూడకుండా తమ కన్నులు మూసుకొన్న వారని తెలుపేవారు. అనేక మంది హ్రజత్ మసీహ్ మౌవుద్ అలైహివస్సలాం వద్దకు వచ్చి సంకేతములను చూపమని అడిగేవారు. అందుకు హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ) గత సంకేతములతో మీరే లబ్ధి పొందినారు, గత వేలాది సంకేతముల నుండి మీరు ఎలాంటి లబ్ధి పొందనప్పుడు మరో దానితో ఎలా లబ్ధి పొందగలరని వారిని ప్రశ్నించేవారు. ఇలాంటి వారు ఎల్లప్పుడు దురదృష్ట వంతులుగానే ఉంటారు. వారి జాతకంలో దురదృష్ట వంతులనే వ్రాసి యున్నది.

(ఖుత్బాతే మహామూద్ సంపుటి 11, పుట 224-225)

అది ప్రతి రోజు పూర్తి అగుచున్న ఒక మహా గొప్ప సంకేతమును గూర్చి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పుచూ ఇట్లనిరి. అల్లాహ్ తాలా నాకొక దుఆ సువార్తవాణి ద్వారా నేర్పించెను. ఆ దుఆ బరాహీనే అహ్మదియ్యాలో గలదు. "**రబ్బి లా తజ్ర్ని ఫర్దన్ వ అంత ఖైరుల్ వారిసీన్**'' అనగా నన్ను ఒంటరిగా వదలకుము. ఒక సముహమును సిద్ధము చేయుము. ఈ అనువాదమును స్వయముగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారే చేసినారు. మరో చోట ఇట్లనిరి. " **యాతీక మిన్ కుల్లి ఫజ్జిన్ అమీక్** " అనగా అతిథులకు అనివార్యముగా అవసరమున్న వస్తు సామాగ్రిని నలు వైపుల నుండి అల్లాహ్ తాలా స్వయముగా సమకూర్చును. మరొక చోట ఇట్లు గలదు, " **యాతీన మిన్ కుల్లి ఫజ్జిన్ అమీక్**" అనగా వారు అన్ని మార్గముల నుండి నీ వద్దకు వచ్చెదరు.

అన్ని మార్గాల నుండి, నలు దిక్కుల నుండి అతిథులు నీ వద్దకు వచ్చెదరు. హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ) మరల ఇట్లు తెల్పిరి: 26 సంవత్సరాల క్రితం ఈ భవిష్యవాణిని ప్రకటించాను. అది నేటికి ఎంతో వైభవముగా పూర్తి అగుచూనే ఉన్నది. ఇది జమాఅతే అహ్మదియ్య అభివృద్ధిని గూర్చి చేసినటు వంటి భవిష్యవాణి. వారి జమాఅత్ ప్రతి రోజు పెరుగుట, ధన త్యాగములో ప్రజలు ముందడుగు వేయుటను వారి సత్యమునకు ఒక అద్భుతమైనా నిదర్శనముగా మనము చూస్తున్నాము. ఇదొక సంకేతము. కాని చూచే కనులు యున్నవారికే కనిపించును, అంధులకు కనిపించదు.

అహ్మదియ్యత్ విజయము, జమాత్ అభివృద్ధి గురించి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహివస్సలాం పలు దైవవాణీలను హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ (ర.అ) ప్రస్తావించినారు. వాటిలోని కొన్నింటిని నేను ఇప్పుడు ప్రవేశపెట్టుచున్నాను. వీటిని వారే (ర) ఆధారాలుగా గుర్తించిరి. వారిట్లనిరి. గత ప్రవక్తల సమాజం త్యాగములు చేసినట్లే అహ్మదీయ జమాత్ కూడ త్యాగములు చేయవలసివచ్చునని అల్లాహ్ తాలా పదే పదే హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహివస్సలాంనకు తెలిపెను. ఒక సారి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహివస్సలాం సత్యస్వప్నములో ఇట్లు చూసిరి. నేను నిజాముద్దీన్ గృహములో ప్రవేశించినాను. నిజాముద్దీన్ అనగా ధర్మ వ్యవస్థ. ఈ సత్య స్వప్న అర్థమేమనగా అహ్మదియ్య జమాఅత్ ఒక రోజు పటిష్ట ధార్మిక వ్యవస్థగా మారును. ప్రపంచ వ్యవస్థలన్నింటిపై ఆధిపత్యం చెలాయించును. ఇన్షా అల్లాహ్. కాని ఈ ఆధిపత్యం ఎలా సాధ్యమగునో దానిని కూడ ఆ సత్య స్వప్నములోనే అల్లాహ్ తాలా తెల్పినట్లు వారు (అ) తెల్పిరి. ఆ మార్గమును గూర్చి తెల్పుచూ వారు (అ) ఇట్లనిరి. ఆ గృహములోకి మనలో కొందరు హుస్సేన్ విధానమును అనుసరిస్తూ, మరి కొందరు హసన్ విధానమును అనుసరిస్తూ ప్రవేశిస్తున్నారు. హ్రజత్ హసన్ (ర) సంధి మార్గమును ఎంచుకొని విజయము సాధించినట్లు, హ్రజత్ హుస్సేన్ (ర) ప్రాణాలను అర్పించి విజయము సాధించిన విషయము అందరికి తెలిసినదే కదా!.

నిజామొద్దీన్ స్థాయికి జమాఅత్ చేరును కాని, కొంచెం సంధి, అనురాగము, ఆప్యాయత, మరి కొంచెం ప్రాణాలర్పించి, త్యాగముల ద్వారా అని హ్రజత్ మసీహ్

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*



మౌవూద్ అలైహి వస్సలాంనకు తెలుపబడెను. సంధి, అనురాగము, ఆప్యాయలతో గాకుండా మన జమాఅత్ అభివృద్ధి చెందునని మనలోని ఎవరైనా భావించినచో వారు పొరపాటు చేస్తున్నట్లే. త్యాగములు, ప్రాణాలర్పించనిదే ఈ జమాఅత్ అభివృద్ధి చెందునని ఎవరైనా భావించినా అది కూడ పొరపాటగును. ఒకసారి సంధి,శాంతి వైపు పోవలసి యుండును, మరొకసారి హుస్సేన్ పద్ధతిని అవలంబించవలసి యుండును. దీని అర్థమేమనగా మనము శత్రువు ముందట మరణించవలసి వచ్చినను అతని మాట వినకూడదు. ఈ రెండు విధానాలు మన కోసం కేటాయించ బడినవి. అంతేగాని కేవలం మసీహ్ మార్గమును గాని, మహ్ది మార్గమును అనుసరించినచో మనము విజయము సాధించలేము, ఆ రెండు మార్గాలలో మధ్య మార్గమును మనము అవలంభించ వలసి యుండును. ఒక విజయము సంధి, సామరస్యాలతో, మరొక విజయము ప్రాణ, ధన త్యాగాలతో లభించును. అప్పుడే జమాఅత్ నిజామొద్దిన్ గృహములో ప్రవేశించును. అప్పుడే పూర్తి విజయము సాధించినట్లగును. ( తఫ్సీరే కబీర్ సంపుటి7, పుట 583) ఈ రెండు విధానాలకు ఉదాహరణను నేడు జమాత్ సభ్యులు చూపుచున్నారు. సంధి, సామరస్యపు సందేశాలను మరియు ధర్మం కోసం త్యాగాలను జమాఅత్ సభ్యులే ఇస్తున్నారు.

మరొక చోట వారు (ర) ఇట్లు తెల్పిరి: హజ్రత్ మసీహ్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు సువార్త వాణి అందడమే గాకుండా స్వప్నంలో కూడ చూపించడం జరిగినది. ఈ విషయము కూడ పై సువార్త వాణికి చెందినదే. మస్జిద్ ముబారక్ కు సమీపంలో ఉన్న గృహము( మిర్జా నిజామోద్దిన్ గృహము)లోకి కొందరు హుస్సేని విధానములో, మరి కొందరు హసన్ విధానములో ప్రవేశిస్తున్నట్లూ చూపడం జరిగినది. ఈ స్వప్నం గూర్చి తెలియగానే ఈ సువార్త వాణి అర్థం ఏమిటి? అని అనేకులు ఆశ్చర్యమునకు గురి అయినారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరల ఇట్లు తెల్పిరి: ఈ సువార్త వాణి యొక్క అర్థం ఏమిటో నాకు కూడ తెలియడం లేదు. కాని సమయానుకూలంగా దీని అర్థం దానికదే బహిర్గతమవుతుందని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలుపు చుండగా నేను స్వయముగా విన్నాను.

(ఖుత్బాతే మహమూద్ సంపుటి3, పుట 39-40)

ఆ కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఒక్కరు కూడ ఉండేవారు కాదు. అయినా కూడ నీ జమాఅత్ ఎంతగా ప్రగతి చెందునానగా నేడు ఆదివాసీలుయుంటున్న విధముగా ప్రపంచములోని ఇతర జాతులు మారిపోవునని అల్లాహ్ తాలా నాకు తెలిపెను అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహివస్సలాం తెల్పిరి.

(అన్వారుల్ ఉలూమ్ సంపుటి 9, పుట 213)

మనము రోజు అల్లాహ్ తాలా సహాయపు క్రొత్త క్రొత్త దృశ్యములను చూస్తున్నాము. ఇతర ప్రజలు ఇతర జాతులు పూర్తిగా సాధారణ స్థాయికి దిగజారి పోయిన ఆ దృశ్యములను కూడ మనము చూచెదము. ఇన్ షా అల్లాహ్. కాని మనలో, మన సంతానములో కూడ ధార్మిక స్ఫూర్తి నింపుకొవలసిన అవసరము మనకు గలదు. తద్వారా అల్లాహ్ తాలా మనకి దృశ్యములను చూపును. సహాయములు ఉన్నచోట వ్యతిరేకతలు కూడ యుండును. ప్రవక్తల పక్షములతో సదా ఇలాగే జరుగుతూ వచ్చెను. కాని ఈ వ్యతిరేకతలు భయపెట్టక విశ్వాసమును దృఢపరుచును, విశ్వాసమును పెంచుటకు కారణమగును.

గత కొద్ది రోజుల క్రితం రబ్వాలో తహ్రీకె జదీద్ కార్యాలయములు, జియావుల్ ఇస్లామ్ ప్రెస్ పై ప్రభుత్వ పోలీసు ప్రత్యేక సంస్థ దాడి చేసి ఇద్దరు మురబ్బిలను, మరికొందరు కార్యకర్తలను తీసుకెళ్లినారు. స్పందనగా కొందరు రబ్వాను నుండి నాకు ఉత్తరము వ్రాసినారు. వీరిలో స్త్రీలు కూడ యున్నరు. మేము ఈ విషయములతో భయపడే వారము కాదు. మా విశ్వాసములు గట్టిగా యున్నవి, సదా యుండును. ఈ సంఘటనను చూచినను మేము ప్రతి కష్టమును ఎదురింతుము, ప్రతి త్యాగమును సమర్పింతుము. ఈ స్ఫూర్తియే ప్రతి విశ్వాసునిలో యుండవలెను. మీరు ఈ త్యాగాలు చేయక తప్పదని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కూడ తెలిపిరి. అల్లాహ్ తాలా వాగ్దానములు, అనేక సహాయక దృశ్యములను మనము చూస్తున్నాము. నిచ్చయముగా అంతిమ విజయము హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) జమాఅత్ నకె లభించును. వ్యతిరేకతలు ఎదురగుచున్నవి, ఎదురగును. దాడులు జరుపే ఈ నిస్సహాయులకు, అకస్మిక తనిఖీలు చేసే వీరికి, దాడులు అనకూడదు, అకస్మిక తనిఖీలు చేసేవీరికి కూడ అందరి కన్న అధిక భయము అహ్మదీయులతోనే కల్గుచున్నది. ఎందుకనగా దైవభీతిని కల్గించుకొనుము అని, అల్లాహ్ కు భయపడుమని, అల్లాహ్ పట్టునుండి తమను తాము కాపాడుకొమ్ము అని అహ్మదీయులే వారిని హెచ్చరిస్తున్నారు. కావున వారి దృష్టిలో అహ్మదీయులు ఇలా ఎలా హెచ్చరించగలరు?. అల్లాహ్ తో భయపెట్టు అధికారము వారికి ఎక్కడిది?. అల్లాహ్ పేరున మమ్ము భయభ్రాంతులకు గురి చేయుచున్నందున వీరిని మించిన పెద్ద ఉగ్రవాదులు మరెవరుంటారు?. అందుకే వీరిని పట్టుకొనుము. హతమార్చుము.

అల్లాహ్ తాలా వారికి వివేకమును ప్రసాదించు గాకా!. యదార్థాన్ని గ్రహించు భాగ్యము కల్గించు గాకా!. యదార్థ ఉగ్రవాదులైన ఈ మౌల్వీల నుండి అల్లాహు తాలా దేశమును రక్షించుగాక! వీరు దేశములో పీడనమును సృష్టించినారు. ఏ ప్రాణి కూడ వీరితో సురక్షితముగా లేదు. ఈ ప్రత్యేక పోలీస్ యంత్రాంగమునకు ఉగ్రవాదులను హతమార్చు శక్తినిచ్చు గాకా!. వీరు శాంతియుతంగా, ప్రేమాభిమానాలతో, దేశ చట్టాలకు లోబడి ఉన్న ఈ అహ్మదీయులపై చేయి వేయుటకు బదులు ఎవరి చేతిలో సాధారణ ప్రజానికపు ప్రాణాలు పోవుచున్నవో, ఎవరి వలన దేశ ప్రతిష్ట దెబ్బతింటున్నదో, ఎవరి వలన ఆ దేశము రెండు చేతులా దోచుకో బడుచున్నదో ఆ ఉగవాదులను పట్టుకునే శక్తినిచ్చు గాకా!. పాకిస్తాన్ అహ్మదీయులను సురక్షితముగా కాపాడమని, ఆ దృష్టుల దుశ్చర్యల నుండి అహ్మదీయులను కాపాడమని అహ్మదీయులు పదే పదే దుఆలు చేస్తుండాలి. త్యాగముల విషయమునకు వచ్చినచో అహ్మదీయులు వాటిని సమర్పించు చుందురు. అల్లాహ్ తాలా ఈ త్యాగములకు త్వరగా ఫలములందించును. ఇన్ షా అల్లాహ్.

అల్‌జీరియాలో కూడ ప్రభుత్వము అహ్మదీయులను చాలా హింసించుచున్నది. అల్లాహ్ తాలా వారిని కూడ రక్షించుగాక! వారికి కూడ స్థిరత్వము ప్రసాదించుగాక!. శాంతి వంతులు, చట్టమును పాటించువారైన అహ్మదీయుల వాస్తవికతను అర్థము చేసుకొనుటకు అక్కడి ప్రభుత్వమునకు బుద్ధి నొసంగు గాక!. అహ్మదీయులు ప్రభుత్వమునకు విరుద్ధముగా కుట్రలు పన్నుచున్నారని లేదా పీడనము సృష్టించ దలచినారని ఆరోపించ బడుతున్నారు. యదార్థమేమనగా ప్రపంచములో ఎక్కడ కూడ అహ్మదీయులు దేశ చట్టమును ఉల్లఘించరు. ప్రభుత్వముతో జగడమాడరు. మేము శాంతి, అనురాగము, ఆప్యాయతలను పంచే వారము. ఇందుకు త్యాగములు సమర్పించవలసి వచ్చినను సమర్పింతురు. ఇన్ షా అల్లాహ్.

నేను మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) తెల్పిన అంశాల వైపు వచ్చెదను. వారిట్లు తెల్పిరి: ప్రపంచములో అందరికన్న అధికమైన వ్యతిరేకతను ధనికులు ప్రదర్శించుదురు. పంజాబ్‌లో ప్రఖ్యాతి గాంచిన జాతీయ వాక్యము “ షరాకత్ దాదాన సర్ దుక్‌దేవి ఖానా” గలదు. అనగా అందరి కన్న వ్యతిరేకత ధనికులు, ఉన్నత వంశస్థులు ప్రదర్శించెదరు. ఎందుకనగా వారిలో నుండే ఒక వ్యక్తి నిలబడి ప్రపంచములో గౌరవం, కీర్తి ప్రతిష్టలను పొందడం ను వారు తట్టుకోలేరు. అలా గౌరవం పొందేవారికి వ్యతిరేకముగా భూమండలంలోని అణువణువుతో పోరాడుటకు వారు సిద్ధముగా ఉందురు. అలాంటి వారికి ప్రపంచస్థాయి గౌరవం లభిస్తుండగా వారు ఎలా సహించగలరు?. అందుకే అలాంటి వారిని పూర్తిగా నామ రూపాలు లేకుండా చేయుటకు తమ శక్తి సామార్థ్యములను అన్నింటిని ఖర్చు చేయుదురు. అయినా కూడ వారు సఫలీకృతులు కాకుండా నిస్సహాయులైనచో వారు చివరికి వారి హృదయ వేదనను బహిర్గతం చేయుదురు. మరల వారు ఇట్లు తెల్పిరి: హజ్రత్ హకీం నూరోద్దిన్ (ర) ప్రథమ ఖలీఫా గారు ఒకసారి ఒక సంఘటనను గూర్చి తెల్పిరి: షాపూర్ భూస్వాములలో ఒక భూస్వామికి ఖాన్ బహదూర్ అనే బిరుదు దక్కినది. ఆ వంశమునకు చెందిన ఒక పేద మహిళ తన కుమారునికి ఖాన్ బహదూర్ అని నామకరణం చేసినది. నీవు ఆ పేరును ఎందుకు పెట్టావని ఆ పేద మహిళను కొందరు ప్రశ్నించగా, నా కుమారుడు పెద్ద వాడైన తరువాత ఏమి అవునో నాకు తెలియదు, కావున ఈ పేరు పెట్టినచో

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)



అతనిలా గౌరవంగా పిలిచినట్లుగా కాకుండా చివరికి నా కుమారుడిని ఆ గౌరవ ప్రదమైన నామముతో పిలుచుకొందురు, అది విని నాకు ఆనందము కల్గునని ఆ మహిళ సమాధానం ఇచ్చినది. కావున కొందరు ఏమి చేయలేక చివరికి అలా పేర్లను పెట్టుకొని వారి హృదయ వేదనను తీర్చుకొందురు. మరల వారు(ర) ఇట్లు తెల్పిరి: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాగ్దానము చేసిన సమయంలో వారి వంశంలో కూడ ఒకరు ఇమాంగా వాగ్దానం చేసినారు. సన్నిహితుల చేష్టలు ఇవి. వారి (అ) బందువులు నీవు వాగ్దానము చేసినావు. ప్రజల శ్రద్ధంతయు నీవైపే యున్నది. కావున వారి శ్రద్ధను నా వైపునకు మరల్చుకొనుటకు నేను కూడ వాగ్దానము చేసానని వారి (అ) తో తెల్పిరి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఒక ఫార్సి ఉదాహరణను తెల్పుచు ఇట్లనిరి: "ఫికర్ హర్ కస్ బఖదర్ హిమ్మత్ ఓస్త్" అనగా ప్రతి ఒక్కరి ఆలోచన, అవగాహన వారి వారి ధైర్యాన్ని బట్టి ఉంటుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నేను కేవలం చిన్న చిన్న జాతుల వారి కోసవే కాకుండా ప్రపంచమంతటికి న్యాయనిర్ణేతగా అవతరించబడినాను అని, పెద్ద పెద్ద చక్రవర్తులు కూడ నన్ను తప్పకుండా అనుసరించాలని ప్రకటణ చేసిరి. కాని వారికి పోటిగా ప్రకటణ చేయువారు మాత్రం కేవలం పేరు పెట్టుకున్నట్లుగానే వారి (అ) వంశంనకు చెందిన వాడే అయినను కేవలం చిల్లర జాతుల వారి కోసమేనని ప్రకటణ చేసుకొనెను. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) వాగ్దానము చేసిన తరువాత ఇంగ్లాండ్‌కు చెందిన చక్రవర్తులు కూడ నన్ను స్వీకరించవలెను అని వారికి లేఖ కూడ వ్రాసి ఆ కాలంలో పరిపాలన చేస్తున్న రాణి గారికి పంపించడమైనది. ఇది ఒక సత్య వాగ్దాత ధైర్యం. అందుకు భిన్నముగా చిల్లర జాతుల వారికి ఇమాంగా వాగ్దానం చేసిన ఆ అవతారుని ధైర్యము కూడ చూడండి. ఒక పోలీస్ అధికారి వచ్చి నీవు ఏదో ప్రకటణ చేసినట్లు ప్రచారం జరుగుతుంది. నీవు ఏ ప్రకటణ చేసావని ప్రశ్నించగా, ఆ చిల్లర జాతుల ఇమాం నేను ఏ ప్రకటణ చేయలేదు, ఎవరో మీకు తప్పుడు సమాచారం అందించి ఉంటారని సమాధానం ఇచ్చెను. కావున ఆకతాయిల వ్యతిరేకత అధికముగా ఉంటుంది.

(ఖుత్బాతే మహమూద్ సంపుటి 3, పుట 38– 39)

బందువులు వ్యతిరేకించడం ప్రారంభించినచో వారి తిరస్కరణ చాలా కఠినముగా ఉంటుంది. ఎదుటి వారిని ఓడించడం కోసం వారు సక్రమమైన, అక్రమమైన మార్గాలను ఎంచుకుంటారు. ఈ విషయమును తెల్పిన తరువాత వారు (ర) మరల ఇట్లు తెల్పిరి: అహ్మదియ్యత్ వలన మా వంశంనకు చెందిన బందువులెందరో మాకు దూరమైనారు. మేము వారితో కలవకపోవడం వలన కాదు, వారే మాతో కలియుటకు ఇష్టపడేవారు కాదు. మా బందువుల నుండి మాకు తిట్లు లభించేవి. తరువాత కాలంలో అహ్మదియ్యత్‌ను స్వీకరించిన మా పెద్దమ్మ కూడ మమ్ము దూషించే వారు. నేను 6, 7 సంవత్సారల వయస్సులో ఉన్నప్పుడు నేను మెట్ల ద్వార ఇంటిపై కప్పుకు వస్తుండగా, నన్ను చూసి మా పెద్దమ్మ పదే పదే " జిహూං జియాకాං ఓహూං జీ కోకో" ఈ పదమును పదే పదే అనడం వలన ఈ పదము నాకు గుర్తుండిపోయినది. నేను ఇంట్లోకి వెళ్ళిన తరువాత ఈ పదము యొక్క అర్థం అడగి తెలుసుకోగా నీ తండ్రి ఎలా చెడ్డవాడో, నీవు కూడ అలాగే చెడ్డవాడివని తెలిసింది. ఖాదియాన్‌లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను బహిష్కరించిరి. వారి ఇంటి పనులు చేయుటకు వచ్చే పని వారిని కూడ రాకుండా చేసారు. కుమ్మరి వారిని, ఇల్లు, ముంగిలి శుభ్రము చేయువారినీ అడ్డుకొనిరి. మా సోదరుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అన్న గారి భార్య, ఇతర బందువులు, స్వయముగా మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మేన మామా గారి కుమారుడు షేర్ అలి మొ॥ వారు రక రకాల ఇబ్బందులకు గురి చేసేవారు. ఒకసారి గుజరాత్ నుండి 7 గురు సోదరులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను కలుసు కొనుటకు ఖాదియాన్ వచ్చిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తోటను చూచుటకు తోట వద్దకు వెళ్ళిరి, మార్గములో మా బందువు ఒకరు తోట నాటుచుండిరి. ఆ బందువు ఆ అతిథులను పలకరిస్తూ మీరు ఎక్కడి నుండి వచ్చారు?. ఎందుకు వచ్చారని ప్రశ్నించిరి. అందుకు ఆ అతిథులు మేము గుజరాత్ నుండి వచ్చాము, మిర్జా గారిని కలవడం కోసం వచ్చామని సమాధానం ఇచ్చిరి. అందుకు మా అ బందువు చూడండి, నేను మిర్జా గారి స్వయాన మేన మామ కుమారుడను, మీ అందరి కన్న ఎక్కువ మిర్జా గారి గురించి నాకు తెలుసు, మిర్జా సాహెబ్ అలాంటి వాడు, ఇలాంటి వాడని తెలుపు చుండగానే అతనికి సమీపంలో ఉన్న ఒక అతిథుడు అతనిని పట్టుకొని, దూరంలో ఉన్న తన సోదరులను త్వరగా రండని పిలువ సాగెను. ఈ దృశ్యమును చూసిన ఆ బందువు భయభ్రాంతులకు గురి అయ్యెను. అతని భయాన్ని చూసి ఆ అహ్మదియ్య అతిథి మేము నిన్ను ఏమి చేయము. ఎందుకనగా మీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి బందువులు, నేను కేవలం మా సోదరులకు నీ రూపాన్ని చూప దలచుకున్నాను. ఎందుకనగా షైతాన్ కనబడదని అందరు అంటూ ఉంటారు. కాని నేడు మేము ఆ షైతాన్‌ను చూసామని, అది నీ రూపంలో ఉన్నదని వదిలి వేసిరి.

(అల్ ఫజల్ సంపుటి 23, సంచిక 132, పుట 3,4. తేది డిసంబర్ 4, 1935)

నీవు తప్ప ఈ వంశస్థుల సంతానములు అంతమగునని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నకు చెప్పబడెను. వ్యతిరేకతలు ఎదురైనవి. అన్ని జరిగినవి. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నకు అల్లాహ్ తాలా భరోసా ఇచ్చుచూ ఇట్లనెను. ఈ వంశ సంతానము నీతోనే కొనసాగును. ఇతరులందరు నామరూపాల్లేకుండా పోవుదురు. ఇలాగే జరిగినది. ఈ జమాఅత్‌లో చేరినవారు మాత్రమే నేటికి ఈ వంశములో మిగిలి యున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ప్రకటన చేసినప్పుడు వంశములో సుమారు 70 మంది పురుషులుండిరి. కాని ఇప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) శారీరక, ఆధ్యాత్మిక సంతానము తప్ప ఆ 70 మందిలో ఒక్కరికి సంతానము కూడ మిగలలేదు. తమతో సాధ్యమైనంత వరకు వారు హజ్రత్ గారి నామమును అంత మొందించుటకు ప్రయత్నించారు. పూర్తిగా తమ వంతు కృషి చేసినారు. ఫలితమేమైనది. వారు స్వయముగా అంతమైనారు. వారి సంతానములు అంతమైనవి. ఇది కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) సత్యమునకు ఒక గొప్ప సంకేతము.

(ఖుత్బాతే మహమూద్ సంపుటి 3, పుట 39)

మరల పెద్దమ్మ బైఅత్ సంఘటనను ప్రస్తావించుచూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఇట్లు తెలిపిరి. కొన్ని భవిష్యవాణీలు, సంకేతములు బాహ్యములో చిన్నవిగా యుండును. కాని వాటి స్థితిని గమనించు వారికి వాటిలో చాలా విషయమును తెలియును. వాటితో విశ్వాసము పెరుగును. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నకు ఒక భవిష్యవాణి అవతరించినది. కాని ఆ భవిష్యవాణిని గూర్చి నాకు నిన్ననే తెలిసినది. ఆ భవిష్యవాణి వ్యక్తి గతమైనదే అయినను, దానిని పరిశీలించినచో అందులో ఎన్నో భవిష్యవాణులు కలవని అర్థమవును. ఈ భవిష్యవాణి అనేకులకు ముందు నుండే తెలుసు, కాని నాకు మాత్రం నిన్ననే తాయి గారి మరణం తరువాత షేక్ యాకూబ్ అలి ఇర్ఫాన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) పై "తాయి ఆయి" అనే ఒక భవిష్యవాణి అవతరించినదని తెలిపిరి. అనగా పెద్దమ్మ వచ్చిరి. ఈ పెద్దమ్మ హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) పెద్దమ్మ. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి పెద్దన్న భార్య. గతంలో అహ్మదీయులకు "తాయి ఆయి " అనే గత భవిష్యవాణి యొక్క అర్థం ఎవరికి సరిగా తెలియనందున రకరకాలుగా ఆ భవిష్యవాణికి అర్థాలుచెప్పుకునేవారు. కొందరు ఒక అర్థాన్ని తెలుపగా, మరొకరు మరో అర్థమును తెలుపేవారు, కాని దాని సహజమైన అర్థం బందుత్వంలో పెద్దమ్మగా పిలువబడు ఒక మహిళ వచ్చును. వచ్చును అనే భావంలో రెండు అర్థాలు గలవు. ఒకటి సాన్నిహిత్యంతో వచ్చుట, రెండవది జమాఅత్‌ను స్వీకరించుట. సాధారణముగా రావడంలో విశేషం ఏమి ఉండదు. సహజంగా బందువులు వస్తూ, పోతూ ఉంటారు. మా ప్రాంతములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వదిన గారిని అందరు తాయి అని పిలుచేవారు. ఈ విధముగా వారి నామమే తాయిగా స్థిరపడింది. కాని ముహమ్మదీ భేగం భవిష్యవాణి సమయంలో వారు ఎంతో బలంగా వ్యతిరేకతను ప్రదర్శించిన విషయం జమాఅత్ పుస్తకాలను చదువే వారికి తెలిసే ఉంటుంది. అనగా ఈ తాయి చాలా భయంకరముగా వ్యతిరేకించేది. ఎందుకనగా వారు ఆ వంశములోనే పెద్ద కోడలు, మరియు భవిష్యవాణి కూడ వారి సోదరి కుమార్తెను గూర్చి అవతరించినది. అందువలనే ఇటు వంశంలో పెద్ద కోడలు

| **అహ్‌దీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

| **అహ్‌దీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణవేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)***

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 10. Thursday, 24 - JUL 2025, Issue No - 30.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

అయినందున, భవిష్యవాణి ప్రకారం జరిగినచో వంశ ప్రతిష్టకు భంగం కల్గునని భావించినందున వారు ఆ సంబంధములను అడ్డుకొనుటలో కీలక పాత్రను పోషించిరి. ఈ విషయంలో ఎదురించుటను తన భాద్యత గా భావించిరి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరల ఇట్లు తెల్పిరి: మహిళల స్వభావంలో, అది కూడ వారు ఇంటికి పెద్ద వారైనచో అన్ని ధార్మిక, ప్రాపంచిక మరియు ఇతర అంశాల కన్న తమ వంశ పరువు ప్రతిష్టలనే అత్యంత గౌరవముగా భావిస్తారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ కాలంలో మసీహ్ గా వాగ్దానం చేసినను ఈ విషయం వారికి అనగా తాయి గారికి తమ వంశ పరువు ప్రతిష్టల కన్న విలువైన అంశంగా భావించే వారు కాదు. అంతేగాకా పెద్ద వారు చిన్న వారిని అనుసరించాలనే విషయంను జీర్ణించుకోలేరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తాయి గారికన్న వయస్సులో చిన్నవారు, అంతేగాకా వారి వారసత్వంగా వచ్చిన ఆస్థిలో నుండి భాగము కూడ తీసుకోలేదు, అందువలన వారి భోజన ఏర్పాట్లన్నియు తాయి గారి గృహము నుండే జరుగేవి. కావున ఈ కారణంగా కూడ తాయి గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) పై ఉపకారం చేస్తున్నానని భావించేవారు. మహిళలో ఈ స్వభావం సహజ సిద్ధముగా ఉంటుంది. అందువలనే వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను తమ ఆధినంలో ఉన్నవారిగా భావించేవారు. మసీహ్ మౌవూద్ (అ) ఆస్థిని తీసుకోలేదు. ఆస్థి అంతయు తన వద్దనే యున్నదని భావించుకోకుండా, నేను భోజనం పంపిస్తున్నాను, నేనే వారి ఖర్చును భరిస్తున్నాను. కావున నేను వారి(అ)పై ఉపకారం చేస్తున్నాను, వారు నా ఆధినములో ఉన్నారని భావించసాగిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ ఒక అరబి పద్యములో ఇలా తెల్పిరి:

**"లుఫా జాతిల్ మవాఇదూ కాన ఉక్లి**
**వ సిర్తూల్ యౌమా ముతాహిముల్ అహలి"**

ఆ పద్యము అర్థమేమనగా: ఒక కాలంలో నేను ఇతరుల ముక్కలపైన జీవితం గడిపే వాడిని, కాని నేడు అల్లాహ్ తాలా నాకు ఎంతటి స్థాయిని కల్పించినాడనగా కొన్ని వేల కుటుంబములు నా ధాన్యగారము ద్వార జీవనం కొనసాగిస్తున్నాయి. హజ్రత్ అఖ్దస్ గారి ఆస్తి వేరుగా లేదని, వారి పెద్ద అన్నయ్య ఆధినములోనే యున్నదని, వారిలో ఆస్తిని ఆధీనములో పెట్టుకోవాలనే కోరికయే లేదని, అందుకు వారి (అ) తండ్రి గారు కూడ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆస్తిని కాపడుకోలేరని సమ్మతి తెల్పినట్లు ఈ పద్యములో ఆ సంఘటణలను గూర్చి కూడ తెలుపడమైనది. కావున ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకున్నచో తాయి గారు విశ్వసిస్తారని ఎవరు ఊహించలేరు. కాని వారు తరువాత కాలంలో విశ్వాసం తీసుకవచ్చి జమాఅత్‌లో చేరినది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఇట్లు తెల్పిరి: ఆధారాలు, ధార్మిక అంశాలు గాకుండా కుటుంబ వ్యవహారాల దృష్ట్యా వారి సోదరి కుమార్తే వివాహం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో జరుగుటకు ఏ మాత్రం సమ్మతించలేక పోయిరి. ఎందుకనగా వారి దృష్టిలో ఇరువురి అనుబందము ఒక యజమానురాలు మరియు ఒక సేవకుని వలె ఉన్నట్లు భావించుకొను చుండిరి. అనగా తాయి గారు తనను తాను యజమానురాలుగా, నవూజ్ బిల్లాహ్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఒక సేవకుడని భావించు చుండిరి. అంతేగాకా మసీహ్ మౌవూద్ (అ)ను ఒక పేద వానిగా భావించేవారు. ఏ పని చేయకుండా కేవలం వారి రొట్టె ముక్కలపై జీవనం గడుపుచున్న వారిగా భావించు చుండిరి. అందుకు తాయి గారు అంగీకరించలేక పోయిరి. ఆ కాలంలో మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను చాలా తీవ్రంగా వ్యతిరేకించేవారు, బందువులందరు వారి (అ) ని కలవటం వదిలి వేసారు. తాయి గారు కూడ వారి (అ) ని కలుసే వారు కాదు. కుటుంభికుల వ్యతిరేకతను గూర్చి తల్లి (ర) గారు (హజ్రత్ అమ్మజాన్ గారు) ఈ విధముగా తెల్పినారు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అమమ్మ గారి కుటుంబములో ఒక పెద్ద వయస్కురాలు ఉండే వారు, చిరాఘ్ భీ, భీ గారి కుమారుడిని ఎవరు చూడనీయడం లేదని అంటుండే వారు. మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఒక దొంగను, ఒక బందిపోటును వేరుగా ఉంచినట్లుగా వేరుగా ఉంచేవారు. ఎందుకనగా వారి వలన తమ కుటుంబానికి చెరుగని మచ్చ వచ్చినదని అందరు భావించ సాగిరి. అలాంటి పరిస్థితిలో తాయి గారు జమాఅత్‌ను స్వీకరిస్తారని తెలుపడం ప్రకృతికి విరుద్ధమైన చర్యగా కనిపించు చుండెను. మానవుని హృదయం మారుతుంది. కాని పరిస్థితులు ఏ విధముగా ఉన్నాయో వాటిని కూడ గమనించవలెను. అలాంటి పరిస్తితిలో వారికి " తాయి వచ్చినదని " సువార్త అందడం జరుగుతుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కు తాయి వచ్చినది అనే సువార్త వాణి అందినది, కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వదిన అవుతుంది. కావున ఈ పదాల దృష్ట్యా తెలియునది ఏమనగా, తాయి గారు ఎప్పుడు బైఅత్ చేస్తారనగా, బైఅత్ తీసుకొను వారితో తాయి గారి సంబంధము తాయి అయి ఉండాలి. ఒకవేళ వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బైఅత్ చేయవలసి వచ్చినచో "వదిన వచ్చినది" (బావజ్ ఆయి) అనే సువార్త వాణి అవతరించాలి. అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి వారు వదిన అవుతుంది కావున "వదిన వచ్చినది" అనే సువార్తవాణి అందాలి. ఒకవేళ హజ్రత్ హకీం నూరొద్దిన్ ప్రథమ ఖలీఫా (ర)గారి కాలంలో బైఅత్ చేయవలసి వచ్చినచో "మసీహ్ మౌవూద్ వంశంనకు చెందిన ఒక మహిళ వచ్చినది" అనే సువార్త వాణి అందాలి. కాని ఇక్కడ తాయి అనే పదం బహిర్గతము చేయు విషయము ఏమిటనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి ఒక కుమారుడు ఖలీఫాగా ఎన్నుకోబడును. వారి హస్తముల పైనే బైఅత్ చేయును. ఒకవేళ వారి సంతానం నుండి ఎవరు కూడ ఖలీఫాగా ఎన్నుకోబడరని తెలిసినచో తాయి అనే పదం వ్యర్థమైనట్లే కదా!. మరల వారు (ర) ఇట్లు తెల్పిరి: ఈ భవిష్యవాణిలో మూడు సందేశములు గలవు. ఒకటి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సంతానంలో నుండే ఒకరు ఖలీఫాగా ఎన్నుకోబడుదురు. రెండవది, ఆ సమయంలో తాయి గారు జమాఅత్‌లో చేరుదరు. మూడవది ఏమిటనగా, తాయి గారి వయస్సును గూర్చి కూడ ఇందులో సందేశం కలదు. అది ఏ విధముగా అనగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వయస్సు ఆ సమయం వరకే 70సంవత్సారాల వరకు ఉండెను. అయిన కూడ వారు (అ) వారి కన్న వయస్సులో పెద్దవారైన ఒక మహిళను గూర్చి వారు చాలా కాలం వరకు జీవించే ఉంటారని భవిష్యవాణి చేయుచున్నారు. అంతేగాకా వారి సంతానం నుండే ఒకరు ఖలీఫా గా ఎన్నుకోబడుదురు. ఆ ఖలీఫా సమయంలో వారు బైఅత్ చేయుదురు. ఇంత పెద్ద వయస్సు లభించడం చాలా గొప్ప విషయం. మానవుని మేధస్సు ఒక నవయువకున్ని గూర్చి కూడ అతడు ఇన్ని సంవత్సారాల వరకు జీవించి యుండును అని ఖచ్చితముగా చెప్పలేదు. ఈ తాయి గారు బహుశా 1927వ సంవత్సరములో పరమపదించిరి. అనగా ఒక వృద్ధురాలిని గూర్చి భవిష్యవాణి చేయడమైనదని అర్థం. మొత్తానికి ఇదొక చాలా అద్భుతమైన భవిష్యవాణి. తాయి గారు బైఅత్ చేయడం, అది కూడ నా కాలంలో చేయడం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహివస్సలాం గారి కుమారులలో ఒకరు ఖలీఫాగా ఎన్నుకోబడడం ఎన్నో సందేశాలను కేవలం రెండు పదాలలోనే పేర్కొనడం జరిగినది.

మరల వారు (ర) ఇట్లు తెల్పిరి: తాయి గారు కేవలం జమాఅత్‌లో చేరడమే గాకుండా వారు వస్సియ్యత్ కూడ చేసిరి. ఈ విషయానికి కూడ ఒక చరిత్ర గలదు. పూర్వపు కుటుంబాలలో ఉన్న ఆచారాలు, సాంప్రదాయాలను చూసినచో తాయి గారు అహ్మదియ్యత్‌ను స్వీకరించడమే గాకుండా, వసియ్యత్ చేయడం కూడ ఒక పెద్ద అద్భుతముగా ఉన్నదని నాకు అనుపిస్తుంది. ముందుగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను వారి పూర్వికుల సమాధి చేయు స్థలంలో కాకుండా మరొక చోట సమాధి చేయుటకు తాయి గారు ఇష్టపడేవారు కాదు. ఆ సమయంలో వారి(అ) వారి పూర్వికులను సమాధి చేసిన స్థలంలో గాకుండా మరెక్కడ సమాధి చేయకూడదని కూడ కబురు పంపిరి. ఎందుకనగా అలా చేసినచో ఇది అవమానంగా భావించబడును. తరువాత కూడ చాలా కాలం వరకు తాయి గారు ఈ విషయంపై ఆరోపణలు చేసినారు. కాని తరువాత వారే స్వయముగా వసియ్యత్ చేసి, బెహస్తీ మఖ్బర లో సమాధి చేయబడిరి. ఒక వివేకవంతునికి ఇదొక పెద్ద నిదర్శనం. చూడడానికి ఇది చాలా సాధారణ విషయం. ఇది కేవలం ఒక వ్యక్తిని గూర్చే గలదు. కాని ఇందులో సత్య నిదర్శనమునకు చెందిన అంశాలు ఎన్నో గలవు. ( ఖుత్బాతే మహమూద్ సంపుటి 11, పుట 251–253)

(8వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz